సంపుటం 11 సంచిక 297

స్థాపితము 1925 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 27-9-1958 శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

100928

రాష్ట్రంలో చెరుకుపంట పోటీలు

హైదరాబాదు, సెప్టెంబరు 26

ఆంధ్రప్రదేశ్‌లో గత సంవత్సరంవలెనే పరిషత్తులలో చెరుకు పంట పోటీలు 1958-59లో జరుపుటకు ప్రభుత్వం రు. 5000 ను మంజూరు చేసినది. ఇవ్వబడే బహుమతులు రాష్ట్ర బహుమతి రు 500 నగదు రూపంలో దాని లేక సేవింగ్సు సర్టిఫికెట్టు రూపంలోగాని గెలచినవారి కోరిక ననుసరించి ఇదికాక ఇంకొక బంగారు పతకం రు. 120 విలువ గలది ఇవ్వబడగలదు. ఇంకా పదిమంది బహుమతులు రు. 100 నగదు రూపంలో 50 శాతానికా బహుమతులు రు. 50 చొప్పున.

చెరకబడిన తరగతులకు సాయం

హైదరాబాద్, సెప్టెంబరు 26

చెరకబడిన తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల రూపంలో రు. 4 లక్షల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది

1956 నుండి 1958 వరకు 1412మంది చెరకబడిన తరగతుల విద్యార్థులకు గ్రాంట్ల రూపంలో రు. 2.25 లక్షలు ఖర్చు చేయబడినవి ఈ సంవత్సరం 1750 మంది విద్యార్థులకు అదనంగా స్కాలర్‌షిప్పుల ఇచ్చుటకు రు 175 లక్షలు ప్రతిపాదించబడినవి. ఇవికాక ప్రతిసంవత్సరం సబ్సిడైజ్డ్ హాస్టళ్ళకు బోర్డింగు గ్రాంటులు విద్యార్థికి రు 150 చొప్పున ఇవ్వబడనున్నవి ఈ సంవత్సరం మధ్యాహ్నభోజనానికి రు. 0.50 లక్షలు అలాట్ చేయబడినవి.

విదేశీ మారకం నష్టం లేకుండా ఇండియాకు ఆహారధాన్యాలు

ముప్పది లక్షల టన్నుల దిగుమతికి యు. ఎస్. తో ఒప్పందం

ఫార్మోజా సమస్యకు శాంతి యుత పరిష్కారం

ఇప్పటికీ సాధ్యమేనని డల్లెస్: అయితే చైనాను గుర్తించడం జరగదట

న్యూయార్క్, సెప్టెం 26

ఫార్మోజా సమస్య శాంతియుత పరిష్కారం యిప్పటికీ సాధ్యమేనని తాను భావిస్తున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ గతరాత్రి అన్నారు చైనాకు ఐక్యరాజ్య సమితిలో ప్రవేశమివ్వడానికి ఆయన తన వ్యతిరేకతను పునరుద్ఘాటించారు. సమితిలో చేర్చుకొంటే చైనా పరిపాలన సంస్కరించబడుతుందను కోవడం పొరపాటని ఆయన అన్నారు.

పరిస్థితినిబట్టి ఫార్మోజా సమస్య శాంతియుతంగా పరిష్కరించబడుతుందనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కమ్యూనిస్టుచైనా అనేది లేదని తాను అనడంలేదనీ కాని అలా తాను ఒప్పుకోడానికీ, దౌత్యసంబంధమైన గుర్తింపుకూ భేదమున్నదనీ ఆయనన్నారు. ఇప్పుడు చైనాను గుర్తిస్తే అమెరికాకు, అమెరికా భద్రతకూ ప్రమాదకరమయిన విధానాల్ని చైనా మరింతగా అవలంబించగలదని డల్లెస్ అన్నారు-

కమ్యూనిజం వ్యాపించకుండా స్వతంత్ర ఆసియా దేశాలకు ఎక్కువ సహాయంచేయాలనీ, వ్యాపార సంబంధాల్ని పెంపొందించుకోవాలనీ అమెరికా సంకల్పిస్తున్నదనీ ఆయనన్నారు

విదేశాంగ మంత్రుల సమావేశం

గ్రోమికో-లాయిడ్ చర్చించలేదని సోవియట్ ప్రకటన

న్యూయార్క్, సెప్టెం 26

దూరప్రాచ్య సమస్యలపై చర్చకు విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరిపే అవకాశాల్ని గురించి రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్‌లాయిడ్‌తో చర్చలు జరిపినట్లు వెలువడిన అమెరికా ప్రతికా వార్తల్ని సోవియటు ప్రతినిధి వర్గ ప్రతినిధి ఖండించారు-

ఈ అంశాన్ని గురించి మంగళవారంనాడు భోజనంవద్ద గ్రోమికో-లాయిడ్ ప్రస్తావించుకోడమే జరిగిందట-

భైరవానితిప్ప ప్రాజెక్టు

అనంతపురం, సెప్టెం 26

హగారినది వరదలవల్ల భైరవానితిప్ప ప్రాజెక్టు డామ్‌కు గండ్లుపడే ప్రమాదం ఏర్పడిఉందనీ తమ ప్రాణాలకు తెగించి ఇంజనీర్లు పనిచేస్తే రింగ్‌బండ్‌ను నిర్మించడం ద్వారా ఈ డామ్‌ను కాపాడినారనీ ఇరిగేషన్ మంత్రి జె. వి. నరసింగరావుగారు తెలిపారు-

హగారినది వరదలవల్ల ఈప్రాజెక్టు యొక్క కొన్ని తాత్కాలిక పనులకు నష్టం కల్గినది.

ఆర్. ఎం. ఎస్. పనివారి నాల్గవ వార్షికోత్సవం

అక్టోబర్ 5 న విజయవాడలో శ్రీ పాటిల్ ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెం 26

అఖిలభారత ఆర్. ఎం ఎస్. పనివారలు [మూడవ తరగతి] నాల్గవ వార్షికోత్సవం అక్టోబర్ 5 వ తేదీ ఆదివారం సాయింత్రం 5 గంటలకు విజయవాడలో జరుగుతుంది కేంద్ర ప్రభుత్వ రవాణాల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్, ఎం. పి. అధ్యక్షత వహిస్తారు.

శ్రీ నాథ్‌పాయ్, అశోక మెహతా, ఎస్. ఎం. బెనర్జీ, పి. వి. జి రాజు, తరిమెల నాగిరెడ్డి, ఎ. ఘోసల్ [పార్లమెంటు సభ్యులు] ఎస్. గురుస్వామి, జి. రమాపతి చటర్జీ ప్రసంగిస్తారు.

డా॥ టి- వి- ఎస్- చలపతిరావు అధ్యక్షతలో ఏర్పడిన ఆహ్వాన సంఘం సమావేశాలకు ఏర్పాట్లను చురుగ్గా చేస్తున్నది.

వారు నిర్ణయించినట్లు సౌతిండియా బ్యాడ్‌మింటన్ ఛాంపియన్ శ్రీ పి. పిన్నయ్య మా విలేఖరికి తెల్పినారు.

ముళుగులో మేజిస్ట్రేట్ ఆఫీసును నెలకొల్పాలి

కాంగ్రెసు కార్యకర్తల అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, సెప్టెంబరు 26

ములుగు తాలూకా కాంగ్రెసు మండల అధ్యక్ష-కార్యదర్శులు మరియు కార్యకర్తల సమావేశము గత సోమవారం ఏటూరి నాగారంలో శ్రీ బి. చెన్నయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో దాదాపు యిరువది తీర్మానములు చేయబడినవి.

మొదటి తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సబ్-మేజిస్ట్రేటు మరియు సబ్-రిజిస్ట్రారు ఆఫీసును ములుగులో నెలకొల్పాలనికోరబడింది. రెండవ తీర్మానంలో ములుగు తాలూకా మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్‌లో చేర్చుటంవలన రెవిన్యూకు సంబంధించిన పనులను ప్రజలు చూచుకొనటంలో చాలా ఇబ్బంది జరుగుచున్నదనీ కాబట్టి వెంటనే దానిని మహబూబాబాద్‌నుండి విడదీసి వరంగల్లు డివిజన్‌లో కలపాలని కోరబడింది.

ఏటూరి నాగారంలో ఒక ఆస్పత్రిని నెలకొల్పవలసిందిగా కోరుతూకూడా తీర్మానించనైనది. యీసమావేశానికి దాదాపు 200 మంది కార్యకర్తలు హాజరయినారు.

ప్లానింగ్ కమిటీ సమావేశం

గత గురువారం వరంగల్లు జిల్లా ప్లానింగ్ మరియు డెవలప్‌మెంటు కమిటీ సమావేశము జిల్లా కలెక్టరు శ్రీ మోహనిస్ బిన్ యమీరు అధ్యక్షతన కలెక్టరు కార్యాలయంలో జరిగినది. యీ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాల పనిని గురించి దీర్ఘమైన చర్చలు జరిగినవి. యీ చర్చలలో శ్రీయుతులు ఆదిల్ బేగ్ (జిల్లా ప్లానింగ్ ఆఫీసరు), అబుల్ కలాం సిద్దీఖి (జిల్లా వైద్య శాఖాధికారి), టి. హయగ్రీవాచారి, ఎం. ఎల్. ఎ. యేపూరి లక్ష్మారెడ్డి, ఎం. ఎల్. సి; రాజేశ్వరరావు, ఎం. ఎల్. ఎ. (ములుగు) కాళోజి రామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశము జిల్లాలో నాలుగు గ్రామాలకు రోడ్డువేయుటకుగాను రు. 40 వేలను మంజూరిచేసింది.

కేంద్ర ప్రభుత్వం సహాయంతో రూపొందించబడిన గ్రామీణ గృహనిర్మాణ పథకంకిందిఅయిదు గ్రామాలలో గృహ నిర్మాణమునకు మహబూబాబాదు తాలూకాలోని జమళ్ళ పెల్లి, కొరివినడివాడ గ్రామాలను ఏర్పరచుటకు నిర్ణయం చేయబడింది. విద్యుచ్ఛక్తిని గురించి కూడా చర్చలు జరిగినవి.

షెటిల్ బ్యాడ్‌మింటన్ పోటీలు

వరంగల్లు జిల్లా షెటిల్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంటు జరుపటానికి పర్వ సన్నాహాలు జరుగుచున్నవి యీ టోర్నమెంటు వచ్చే నెల పదకొండవ తేదీనుండి ప్రారంభింపబడగలవు. టీముల ఎంటీ ఆఖరు తేదీ అక్టోబరు 6. కారమ్స్ బోర్డు టోర్నమెంటును కూడా పర్వరచుటకు యీ కమిటీ

ఎస్. బి. రామ్ & సన్స్

తమ రామ్ డ్రెసెస్‌కు.

సుల్తాన్‌బజార్, (క్రాస్) హైదరాబాదునందు రామ్ తెరువబడునని తెలుపుటకు సంతసించుచున్నారు

అందము, అలంకరణ, మన్నికలకు, పెద్దలు, పిన్నల అన్ని విధములైన దుస్తులను గొప్ప స్టాకునుండి పొందగలరని మా అభిమానులను కోరుచున్నాము

హైదరాబాదీ సు :-

రామ్‌దయాల్ సేడ్‌మల్

టుబాకో బజార్, సికింద్రాబాద్.

ఫోన్: 3951.

A. A

కొత్తఢిల్లీ, సెప్టెం 26

నేడు వాషింగ్‌టన్‌లో భారత మరియు యునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వాల మధ్య చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి ముప్పది లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఇండియాకు సరఫరా చేయబడగలవు.

యు. ఎస్. పబ్లిక్ లా 480 ని అనుసరించి చేసుకొనబడిన ఈ క్రొత్త ఒప్పందాన్ని అనుసరించి 233 మిలియన్ డాలర్ల ఆహారధాన్యం సరఫరా చేయబడగలదు ఈ మొత్తం తొలుత ఆశించినదానికన్నా 33 మిలియన్ డాలర్లు అధికము.

ఈ మిగులు వ్యవసాయ ఉత్పత్తుల ఒప్పందాన్ని అనుసరించి భారతదేశం 2.8 మిలియన్ టన్నుల గోధుమను ఒక లక్ష టన్నుల మొక్కజొన్నలను 2 లక్షల టన్నుల జొన్నలను రూపాయలలోకొంటుంది. ధాన్యంచేరవేతకై ఖర్చులలో 50 శాతము క్రింద 49.7 మిలియన్ డాలర్లు ఈ ఒప్పందములో చేర్చబడినవి.

1958 ఒప్పందాన్ని అనుసరించి 383 మిలియన్ డాలర్లఆహారధాన్యాల దిగుమతి జరుగగలదు. ఈ సంవత్సరంలో 57 మిలియన్ డాలర్ల ధాన్యం దిగుమతి చేసుకొనబడగలదు ఈఒప్పందాలను అనుసరించి దిగుమతిచేసుకొనే ధాన్యంపై వచ్చే రూపాయలలో 43 శాతము ఇక్కడి ఆర్థికాభివృద్ధి ప్రణాళికలపై ఖర్చు చేయబడుతుంది. ఇంకొక 15 శాతము గ్రాంటుగా ఇవ్వబడుతుంది. మిగతాభాగంయునైటెడ్ స్టేట్సు భారతదేశంలో తన అభీష్టాన్ని అనుసరించి ఖర్చు చేయగలదు. భారతదేశానికి విదేశీమారకం నష్టంలేకుండా ఈధాన్యపు దిగుమతి జరుగుచున్నది.

న్యాయశాఖామంత్రి శ్రీగవి వెంకటరెడ్డినాయుడు

సెప్టెంబరు 27వ తేదీ మధ్యాహ్నం 1గంటకు కాజీపేటలో రైలుదిగి సిద్దిపేటవెళ్ళుతారు. అదేరోజు రాత్రి 8 గంటలకు వారు తిరిగి హైదరాబాదు వస్తారు 29 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు మళ్ళీ మెదక్ వెళ్ళుతారు. రాత్రి 8 గంటలకు తిరిగి వస్తారు.

ఇండియానుండి మందుల ఎగుమతి

1957లో రు.1 కోటి విలువైనవి

న్యూఢిల్లీ, సెప్టెం 26

భారతదేశంనుండి 1957లో కోటి రూపాయల విలువైన మందులు ఎగుమతి అయినవి.

పాకిస్తాన్, నేపాల్ తదితర ఆగ్నేయాసియా, పశ్చిమాసియా దేశాలకు భారతదేశం మందుల్ని ఎగుమతి చేస్తున్నది. ఈ ఎగుమతుల్ని పెంపొందించడానికి అనేక చర్యలు గైకొనబడుతున్నవి

దీనికై ఒక ఎగుమతి కౌన్సిల్ నెలకొల్పబడింది, ప్రత్యేక లైసెన్సు పథకం రూపొందించబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హిందీ ప్రణాళిక

అక్టోబర్ 2న విజయవాడలో ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెం 26

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారుఆంధ్ర జిల్లాలలో 44 కేంద్రములలో హిందీ ప్రచారాభివృద్ధికి విశేషముగా తోడ్పడుటకు ఒక ప్రణాళికను రూపొందించి ఉన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు సాయంత్రం గం. 5లకు విజయవాడలోని శ్రీరామమోహన గ్రంథాలయ భవనంలో ఆ ప్రణాళిక ప్రారంభోత్సవము జరుగును. ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు, శ్రీ జి. యస్. రాజు అధ్యక్షతవహించెదరు. ఆంధ్ర ప్రభుత్వ హిందీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఇలపావులూరి పాండురంగారావు, శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ ఉన్నవ రాజ గోపాల కృష్ణయ్య ఉపన్యసించెదరు.

భూదాన, గ్రామదాన బిల్లులపై కళాచర్చలు

1960 నుండి రాజకీయాలనుండి నిష్క్రమిస్తానని ఆంధ్ర రెవిన్యూ మంత్రి ప్రకటన

చేదాని (గుంటూరు జిల్లా), సెప్టెం 23

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నిన్న యిక్కడ ఆచార్యవినోబా భావేను కలుసుకొని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశ పెట్టబడే భూదాన, గ్రామదాన ముసాయిదా బిల్లులపై గంటసేపు చర్చలు జరిపారు.

వినోబాభావేను కలవడానికి ప్రత్యేకంగా యిక్కడికి వచ్చిన శ్రీ కళా వెంకటరావు ఆ తరువాత విలేఖరులతో మాట్లాడుతూ ఆ బిల్లు సర్వసేవా సంఘం విడుదల చేసిన ముసాయిదా బిల్లులవలె నేడున్నదన్నారు. దానంచేసిన భూమి రాష్ట్రప్రభుత్వ సభ్యుల అధీనంలో ఉంటుందని, వినోబాజీతో సంప్రతించి ప్రభుత్వం ఆ బోర్డు సభ్యుల్ని నామినేట్ చేస్తుందనీ మంత్రి అన్నారు. అట్టి బదిలీలకు రిజిస్ట్రేషన్ స్టాంపుఫీజు అవసరంలేదు. అట్టిభూమి అభివృద్ధికి సహాయం చేయబడుతుంది. గ్రామదాన గ్రామాలలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతు పనులు ప్రారంభించబడుతాయి.

ఆంధ్రభూమి కేటాయింపు నియమాలు, భూమి పరిమితి బిల్లుల్ని గురించికూడా వినోబా-కళాలు చర్చించారు.

భూసంస్కరణల విషయమై ఏకీకృత విధానం మంచిదని వినోబా అభిప్రాయపడినారు. అయితే ప్రాంతీయ పరిస్థితుల్నిబట్టి స్వల్పమైన మార్పు లుండవచ్చునన్నారు.

పాఠశాలలలో హిందీ నిర్బంధం

హిందీకి ఆంధ్రలో వ్యతిరేకత లేదనీ, ఏటా 50 వేల మంది హిందీ పరీక్షలకు హాజరవుతున్నారనీ శ్రీ కళా అన్నారు. వచ్చే ఏటినుండి పాఠశాలలలో హిందీ నిర్బంధ పఠనీయంగా ఉంటుందని ఆయనన్నారు.

మీరు రాజకీయాలనుండి నిష్క్రమిస్తున్నారా? అని ప్రశ్నించగా "1960 తరువాత యీ విధమైన కీయాలనుండి నిష్క్రమిస్తాను" అని ఆయనన్నారు. (యు. పి-ఐ).

ఫార్మోజాసమస్య పరిష్కారం

బలప్రయోగంద్వారా జరగరాదని మాక్మిలన్

లండన్, సెప్టెంబర్ 26

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నిన్న కార్మిక నాయకుల ప్రతినిధివర్గముతో ముచ్చటిస్తూ దూరప్రాచ్య క్లిష్టపరిస్థితిపై ప్రభుత్వదృక్పథాన్ని స్పష్టంగా ఉంచినారు ఈ వివాదం బలప్రయోగం ద్వారా పరిష్కారం కారాదని, పరస్పరమంతా పట్టుపట్టాలన్నారు.

శాంతి పరిపోషణదృష్ట్యా బహిరంగ ప్రకటనలు గాక రహస్యచర్చలు, దౌత్య ప్రతినిధుల రాయబారాలు అవసరమని మాక్మిలన్ అన్నారు

కమ్యూనిస్టులు స్వతంత్ర దేశాల్ని విభజించ గోరుతుంటారనీ. దానిని సాగనివ్వరాదనీ ఆయనన్నారు ...

స్టాండర్డు తూనికలు, కొలతలు

రాష్ట్ర గవర్నర్ చే అర్డినెన్స్‌జారీ

హైదరాబాద్, సెప్టెం 26

స్టాండర్డు తూనికలు, కొలతల అమలుకై ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నేడు ఒక అర్డినెన్సును జారీచేశారు. ఈ అర్డినెన్స్ 1956సంవత్సరపు హైదరాబాద్ తూనికలు, కొలతలచట్టం 1949సంవత్సరపు మద్రాస్ తూనికలు, కొలతల చట్టాన్ని రద్దుచేస్తూ ఈఅర్డినెన్స్ అమలుకై ప్రభుత్వానికి అవసరమైనఅధికారాన్ని ఇస్తున్నది.

హైదరాబాద్, సెప్టెం 26

హామాంజ్‌లోని గాజీస్థాన్ హిందీ విద్యాలయంవారు అక్టోబర్ 2 వ తేదీ సాయంత్రం వాల్గు గంటలనుండి గాంధీ జయంతి సందర్భంగా ఈ దిగువ కార్యక్రమాన్ని జరుపుతారు:- 4 నుండి 5 వరకు సర్వధర్మ ప్రార్థన, 5 నుండి 6వరకు గాంధీజీపై ప్రసంగాలు 6 నుండి ప్రార్థన.

భూటాన్ అర్థికాభివృద్ధికి ఇండియా చేయూత

భూటాన్ ప్రధానికి, మహారాజాకు భారత ప్రధాని హామీ

పారో, సెప్టెం 26

భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు భారత దేశం సహాయపడగలదనిప్రధాని నెహ్రూభూటాన్ మహారాజాకు హామీ ఇచ్చారు.

గడచిన రెండురోజులనుండి భారత ప్రధాని మరియు భూటాన్ మహారాజా మధ్య జరిగిన సంప్రదింపులు ప్రధానంగా భూటాన్ దేశపు ఆర్థికాభివృద్ధికి సంబంధించినవేను. భూటాన్ ప్రధానితో గూడా నెహ్రూ ఈ విషయమే సంప్రదించారు. ఇండియా భూటాన్‌ల మధ్య రాకపోకల సౌకర్యాల ముఖ్యంగా రోడ్ల అభివృద్ధి వరకాలిన అవసరాన్ని భారత ప్రధాని భూటాన్ మహారాజాకు ప్రధానికి వివరించారట. భూటాన్‌కు అవసరమైన సాంకేతిక తదితర సహాయాన్ని ఇండియాచేయగలదనిగూడా తెల్పారు 1943 ఒప్పందాన్ని అనుసరించిభూటాన్ విదేశ వ్యవహారాలలో భారత దేశము సలహానుపాటించగలదు. నెహ్రూరేపు భూటాన్‌నుండి భారత దేశానికి రైలు దేరుతున్నారు.

గ్రామ సేవకులకు బహుమతులు

హైదరాబాద్, సెప్టెం 26

చిత్తూరు జిల్లా రామకుప్పంలో సెప్టెంబరు 13 వ తేదీన జరిగిన జిల్లా ప్లానింగ్, అభివృద్ధి సంఘ సమావేశములో బాగా పనిచేసిన గ్రామ సేవకుని బాగా పనిచేసిన గ్రామాన్ని నిర్ణయించి బహుమతి యిచ్చుటకై కలెక్టరు అధ్యక్షతను ఒక సంఘం నియమించబడింది ఈ సంఘంలో యితర సభ్యులు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ టి. మణవాళ నాయుడు, శ్రీ వి. రామానుజరెడ్డి, శ్రీ జి. రామమూర్తిగారలు; 13 వ తేదీ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ సి సూర్య ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమావేశంలో సమీక్షించారు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద యింతవరకు రు. 1,69 539 లు వసూలైందనీ. లక్ష్యము 50 లక్షలనీ అధ్యక్షుడు తెలియచేశారు

రామకుప్పం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రాఘవరెడ్డిగారు కలెక్టరుకు ఒక విజ్ఞప్తి సమర్పిస్తూ. యీ ప్రాంతంలోని ఆర్థిక పరిస్థితులను చక్కగా పరిశీలించి రైతులకు యిబ్బందులు తొలగించటానికి అధికారులు కృషిచేయుచున్నట్లు ఆదేశాలు యివ్వవలసిందని కోరారు దీనికి కలెక్టరుగారు అంగీకరించారు స్థానిక శాసనసభ్యుడు శ్రీ డి రామబ్రహ్మంగారు కార్యక్రమాలను నిర్వహించటంలో అధికారులకు తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు శ్రీ ఆర్. పార్థసారథి నాయుడు, శ్రీ కె వి. మూర్తి, శ్రీ పి. వెంకటరత్నంగార్లను పారిశ్రామిక ఉపసంఘంలోకి కోఆప్టుచేసుకున్నారు. రాబీ ఉత్పత్తి ఉద్యమంలో పాల్గొని, దానిని విజయవంతం చేయవలసిందని సభాంతంలో కలెక్టరుగారు అందరికీ విజ్ఞప్తిచేశారు

....

సుప్రీంకోర్టు జడ్జీల సర్వీసు బిల్లుకు లోకసభామోదం

న్యూఢిల్లీ, సెప్టెం 26

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సర్వీసు నిబంధనల బిల్లును లోకసభ నిన్న ఆమోదించినది ఈ బిల్లు ప్రకారం జడ్జీలకు జీతాలు ఎక్కువ అవుతాయి. కాని పింఛను కొంచెం ఇచ్చు మించు యిస్తుటవలనే ఉంటుంది

రాజ్యసభ నిన్న మర్చెంట్ షిపింగ్ బిల్లును ఆమోదించినది లోకసభ యీ బిల్లును లోగడనే ఆమోదించి ఉంది

నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు

జిల్లా ప్లానింగ్ కమిటి నిర్ణయాలు

నల్గొండ, సెప్టెం 26

నారాయణపురం బ్లాకులో పల్లెగ్రామాలవారు 10 వేల రూపాయలను, 2 ఎకరాలభూమిని ప్రజా విరాళంగా ఇవ్వగలుగుతారో ఆగ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడానికి నల్గొండ జిల్లా అభివృద్ధి సంఘం నిర్ణయించింది

గ్రామాల్లో పొదుపు ఉద్యమాన్ని విస్తరింప జేయడానికై తాలూకా, బ్లాకు స్థాయిల్లో తక్షణమే ఉపసంఘాల్ని నియమించాలనికూడా నిర్ధారించ బడింది.

ఈ జిల్లా అభివృద్ధి సంఘ సమావేశానికి నల్గొండ కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్ అధ్యక్షత వహించారు.

ప్రణాళిక కార్యక్రమాలపట్ల ప్రజా సహకారాన్ని సాధించే నిమిత్తం బ్లాకు ప్లానింగ్ అభివృద్ధి కమిటీలోని ఒక్కొక్క సభ్యునికి ఒక్కొక్క గ్రామం కేటాయించబడి తీవ్రకృషి జరిగేట్లు చూడాలనికూడా తలపెట్టబడింది. గ్రామాల అభివృద్ధికి కృషి చేసేవారికి అన్నిసౌకర్యాలూ కల్పించబడుతాయని కలెక్టరు అనధికార సభ్యులకు హామీ ఇచ్చారు

నల్గొండ జిల్లా కొన్ని ప్రాంతాలు నీటి కొరతవల్ల దెబ్బతిన్నాయి కాబట్టి గొట్టపుబావుల ఏర్పాటును ఆలోచించాలని డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండాలక్ష్మణ్ అన్నారు. రాబి పంట అధికోత్పత్తి ఉద్యమం అమలును గురించి కూడా కమిటీవారు ఆలోచించారు.

శ్రీ ఉన్నవ లక్ష్మీ నారాయణ అస్తమయం

దేశ సర్వతోముఖ అభివృద్ధికి కృషిచేసిన వృద్ధనాయకునికి పలువురి జోహార్లు

గుంటూరు, సెప్టెంబరు 26

ప్రముఖ రాజకీయ వేత్త, సాహితీ పరుడుఅయిన శ్రీఉన్నవ లక్ష్మీనారాయణ గత రాత్రి గుండెజబ్బుతో మరణించారు; ఆయనవయస్సు 81.

స్వర్గీయ ప్రకాశంగారి వరానికి చెందిన శ్రీలక్ష్మీనారాయణ ఆంధ్రీ ధర్మ నిర్మాతలలో ఒకరు. ఆయన తెలుగు సాహిత్యానికికూడా చాలా సేవచేశారు. గుంటూరు శారదానికేతన వ్యవస్థాపకుడు. ఇది టాగూర్ శాంతి నికేతనంవలె బాలికలకు సర్వ హించబడేవిద్యాసంస్థ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన అనేకసార్లు సత్యాగ్రహంచేశారు.

ఆయన రాజకీయ జీవితంలో స్వర్గీయ ప్రకాశం, దేశభక్త కొండా వెంకటప్పయ్య గారలతో కలసి పని చేశారు.

భాషా రాష్ట్రీకరణమానికి ఘనాదులు చేసిన వారిలో ఆయన కరు 1913 లో జాపట్లలో జరిగిన ప్రథమ ఆంధ్ర మహాసభ ఆహ్వాన సంఘ కార్యదర్శిగా పని చేశారు. 1922 లో ఏలూరులో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించారు.

ఆయన ప్రముఖ రచయిత కూడ. హరిజనుల పరిస్థితుల్ని వివరిస్తూ ఆయన వ్రాసిన "నూలపల్లి" కేంద్ర సాహిత్య అకాడెమీచే హిందీ తదితర భారతీయ భాషలలోనికి అనువదించబడింది ఆయన ప్రస్తుతం "తిక్కన" గ్రంథాని వ్రాస్తున్నారు. మరణించేటప్పటికి అది పూర్తికాలేదు. దీనిని పూర్తిచేసి ఆంధ్రప్రజలకు అందజేయాలని గత రెండేళ్ళుగా ఆయన ఆతృతపడుతున్నారు.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణకు వృద్ధసోదరి, ఏకైకపుత్రుడు ఉన్నారు.

పల్నాడు తాలూకాలో అటవీ చట్టాల్ని ఉల్లంఘించిన సత్యాగ్రహులతో లిజట్టుకు ఆయన నాయకత్వం వహించారు స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులుకు ఆయన సన్నిహిత సహచరుడు. ఆయన గుంటూరులో వితంతు శరణాలయాన్ని నెలకొల్పి అనేక మంది వితంతువులకు ద్వితీయ వివాహం చేశారు. ప్రాచీన సంస్కృతి పరిపోషణకు తన భార్యతో కలసి శారదా నికేతనాన్ని నెలకొల్పారు.

ఆయన 1877సంవత్సరం డిసెంబర్ 4 వ తేదీన గుంటూరు జిల్లా ఉన్నవ గ్రామంలో జన్మించారు 1902 లో డబ్లిన్‌లో బారిస్టర్ డిగ్రీనిపొందారు. 1921 లో పెద్ద ప్రాక్టీసును వదులుకొని స్వాతంత్ర్య తారాం, స్వర్గీయ మాడభూషి నరసింహాచారితో సహా జాతీయోద్యమంలో జైలుశిక్షను పొందారు మళ్ళీ 1940, 1942 లో జైలు శిక్షను అనుభవించారు.

ఈమధ్యాహ్నం శ్రీ లక్ష్మీనారాయణగారి భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి. వేలకొలది స్మశానవాటికకు వెళ్లి శ్రద్ధాంజలిని సమర్పించారు. నేడు గుంటూరులో విద్యాసంస్థలు, దుకాణాలు మూయబడినవి.

ముఖ్యమంత్రి ప్రకటన

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఇలా తెలియచేశారు:-

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్ వృద్ధనాయకులలో శ్రీలక్ష్మీనారాయణగారు ఒకరు. వీరు స్వాతంత్ర్య యోధులు మాత్రమే కాక సాహిత్యవేత్త గూడా. వీరి మూలపల్లి పూర్తి ఆంధ్రదేశంలో ప్రసిద్ధము. శ్రీ లక్ష్మీనారాయణగారి ఆత్మకు శాంతి కలుగు గాక.

స్పీకర్ సంతాపం

ఉన్నవ లక్ష్మీనారాయణగారిమృతి పట్ల రాష్ట్ర శాసనసభ స్పీకర్ కాళేశ్వరరావుగారు ఈవిధంగా తమసంతాపాన్ని వ్యక్తంచేశారు:-

శ్రీలక్ష్మీనారాయణగారి మృతితో ఆంధ్రదేశం మరొక వృద్ధ నాయకుని కోల్పోయినది- శ్రీ లక్ష్మీనారాయణగారు బ్యారిస్టరయినా ఎన్నడూ ఆ వృత్తిని అవలంబించలేదు. స్వచ్ఛందంగా దారిద్ర్యాన్ని వరించారు. దేశపు సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడినారు. సర్వాన్ని త్యాగం చేశారు. వీరు వీరివిలీనమతి పెక్కు పర్యాయాలు స్వాతంత్ర్య ఉద్యమంలో జైళ్ళకు వెళ్ళారు మతపరంగాను, సాంఘికంగాను దక్షిణ భారతానికి అధికంగా సేవచేశారు వీరు గుంటూరులో స్థాపించి అభివృద్ధిగావించిన శారదా నికేతనము భారతీయ మహిళలకు ఏర్పరచబడిన జాతీయ విద్యా సంస్థలలో పేరెన్నికగన్నది. అనుచికి తెలుగు సాహిత్య నిర్మాతలలో ప్రముఖులు కీరు. నేను వారి కుటుంబానికి నా సంతాపాన్ని తెల్పుతున్నాను.

పాకిస్తాన్‌తారపై మానభంగ యత్నం

నూర్జహాన్ వివరణ

లాహోర్ సెప్టెం 25

ప్రభుత్వం పంపిన ఫిల్ము ప్రతినిధి వర్గ సభ్యురాలిగా యిటీవల రష్యాలో పర్యటించివచ్చిన పాకిస్తాన్ ప్రముఖ సినీమా తార నూర్ జహాన్ తన దేశపు ప్రతినిధివర్గ సభ్యుడొకడు ఒక రాత్రి తనను చెరచ ప్రయత్నించాడని నేడు ఇక్కడ ఆరోపించినది.

ఉత్తర పాకిస్తాన్ రాజధాని తాష్‌కెంట్‌లోని ఒక హోటల్ గదిలో తాను నిద్రిస్తుండగా రాత్రి ఆతడుతనపై పడుతుండగా రష్యన్ అనువాదకుడు రావడంవలన ఎట్టిదుస్సంఘటనా జరగలేదని ఆమె చెప్పింది.

తాను యిక ముందెన్నడూ ఫిల్ము ప్రతినిధివర్గాలతో విదేశాలకు వెళ్లనని ఆమె పేర్కొన్నది. ఇతరులుకూడ వెళ్ళరాదని ఆమె సలహా చెప్పింది. ఈ దేశంలో తాను నీతిగా బ్రతకడానికి వీలులేకపోతే మరో దేశానికి పోతానన్నది.

—...

కదం డాం గండ్లు

దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వ అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెం 26

ఆంధ్రప్రదేశ్‌లో కదం డాం కు గండ్లుపడడానికి దారితీసిన కారణాలను గురించి దర్యాప్తు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినదని నిన్న రాజ్యసభలో ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథి వెల్లడించారు.

కదం డాం కొట్టుకొని పోవడంపై వచ్చిన వార్తలు పరస్పర విరుద్ధంగా ఉన్నవనీ డాం నిర్మాణం, డిజైనులో అవినీతి, అక్రమ పరిపాలన రు. 50 లక్షల నష్టం సంభవించడానికి కారణమనీ యీ సమస్యపై చర్చను ప్రారంభించిన శ్రీ వి ప్రసాదరావు (కమ్యూ) అన్నారు. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరపాలని ఆయనన్నారు ఈవిషయమై దర్యాప్తు జరగాలని కాంగ్రెసు సభ్యులుకూడ పేర్కొన్నారు.

డాంకు గండ్లుపడిన విషయమై తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చించానని, యీ విషయమై దర్యాప్తు జరపడానికి ఆయన అంగీకరించినే, త్వరలో ఒక కమిటి నియమిస్తుందనీ శ్రీ హాథి చెప్పారు.

తరువాత సభ శనివారంనాటికి వాయిదా పడింది.

ప్రకటన

బోయిన్‌పల్లి కంటోన్మెంట్‌బజార్‌లో గల ఇంటి నెం. 267 శ్రీ పూదరాం వల్ద్ తుల్‌సిరాం వగైరా వాండ్ల వద్ద నుండి కొనుచున్నాను. కాబట్టి యెవరికైన ఆక్షేపణ వున్న యెడల 4 రోజులలోగా నాకు తెలుపవలసినది. లేని యెడల నేను రిజిష్టరు చేయించుకోగలను.

ఇట్లు

గందకోటి గండయ్య

సైకిల్ షెప్పాపు,
కంటోన్మెంట్‌బజార్, బోయిన్‌పల్లి.

శిక్షణ యివ్వబడును.

హెచ్. యస్. సి. పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థి విద్యార్థినులకు పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫిస్టులుగనూ, సిగ్నలర్లుగనూ మరియూ వైర్లెస్ ఆపరేటర్లుగనూ పనిచేయుటకు శిక్షణ యివ్వబడును. వివరములకు 25 న. పై. పంపుడు.

ప్రిన్సిపాల్

టెలాటెలిగ్రాఫ్ అండ్ వైర్లెస్ టెక్నికల్ కాలేజి, భమ్మంమెట్టు
C. Rly.



ప్రెసిడెంట్
ఫౌన్ టెన్ పెన్

విరోధి నం॥ భాద్రపద శుక్ల పూర్ణిమ రా॥ 3-14 ఘంటా వ. 11-49 రా. న. 1-44 మొ: 12-22 వరకు (శాలివాహన శకము: 5-7-1880) 1958 సెప్టెంబర్ 27 శనివారము

డబ్బు-సత్యం

"డబ్బు స్థానాన్ని క్రమ విలువ ఆక్రమించుకొని ఉన్నంతవరకు సత్యం అచంచలంగానే ఉంది. కాని సమాజ గమనానికి ధనమే ప్రధానమైనప్పటి నుండి అదిసడలిపోయింది. నిజానికి డబ్బు చాలపాపిష్ఠిది".

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 27

శనివారము

దశాంశపద్ధతి కొలతలు, తూనికలు

మన దేశములో యీ సంవత్సరము 1 వ అక్టోబరు నుండి క్రొత్తవిధమైన కొలతలు, తూనికలు ప్రవేశపెట్టబడుచున్నవి. మొట్టమొదలు, యీ కొలతలు, తూనికలు కొన్ని ప్రాంతాలలోను మరియు కొన్ని పరిశ్రమలలోను ప్రవేశపెట్టబడును. తరువాత క్రమక్రమముగా యీ పద్ధతి తూనికలు, కొలతలు అన్ని ప్రాంతాలలోను, అన్ని పరిశ్రమలలోను ప్రవేశపెట్టబడుట జరుగగలదు. ఈ విధముగా మన వ్యాపార, వాణిజ్యరంగాలలో ఒక నూతన శకమునకు ప్రారంభము జరుగుచున్నది.

మనము అంతర్జాతీయమైన అంకెలను ఆమోదించియున్నాము. భారత రాజ్యాంగ పరిషత్తు యీ అంకెలు దేశములోని అన్ని భాషలలోను అధికారఅంకెలుగా నిర్ణయించి తీర్మానించినది. ప్రస్తుతము యీ అంకెలనే మనము అన్ని భాషలలోను ఉపయోగించుచున్నాము. తరువాత మన నాణెములకు దశాంశపద్ధతినివర్తింపజేసినాము. ప్రస్తుతము మన నాణెములు రూపాయికి నూరునయాపైసలుగా రూపొందియున్నవి. ఇది లెక్కలకు సుకరముగా నుండుపద్ధతి. పది నయాపైసల నాణెములు, అయిదు నయాపైసల నాణెములు యీ ఉద్దేశముతోనే జారీ చేయబడి, అమలులో నున్నవి. అంతర్జాతీయముగా కూడ యీ పద్ధతి సౌకర్యముతో కూడుకొనియున్నది.

అంతర్జాతీయమైన అంకెలను స్వీకరించి, నాణెములకు దశాంశపద్ధతిని వర్తింపజేసిన, తరువాత ప్రస్తుతము తూనికలకు, కొలతలకుగూడ దశాంశపద్ధతి అనగా మెట్రిక్ పద్ధతి వర్తింప జేయబడుచున్నది. నాణెములలో దశాంశమునకు ప్రాధాన్యము యిచ్చిన రీతిగానే, కొలతలకు, తూనికలకు యీ పద్ధతి ప్రకారము, దశాంశమునకు ప్రాధాన్యము నిచ్చుట జరుగుచున్నది. ఈ విధముగా నాణెముల పద్ధతికి, తూనికలు మరియు కొలతల పద్ధతికిని, దశాంశ ప్రాతిపదిక మీద సమన్వయము కుదిరి, లెక్కలుచేయుటలోమంచిసౌలభ్యము యేర్పడి, అంతర్జాతీయముగా అనేక దేశాలతో మనకు యీ మార్గమున ఒకవిధమైన సమైక్యత కుదురుచున్నది. అందుచేత యీ మెట్రిక్ పద్ధతి తూనికలు మరియు కొలతలను, ప్రచారములోనికి తీసికొని వచ్చుటలో ప్రజలు సంపూర్ణముగా సహకరించి, తమ కర్తవ్యమును నెరవేర్చవలసియున్నది.

ప్రస్తుతము ప్రపంచములోని అత్యధిక దేశాలు యీ మెట్రిక్ పద్ధతి (దశాంశ)కొలతలను, తూనికలను అనుసరించుచున్నవి. ఆఫ్ఘనిస్తాన్, కాంబోడియా, చైనా, ఇండోనీసియా, ఈరాన్, ఇజ్రాయిల్, జాపాన్, జోర్డాన్, ఫిలిప్పైన్సు, దక్షిణ కొరియా, సిరియా, తాయిలాండ్, దక్షిణ వియత్నాం మొదలైన ప్రపంచములోని డెబ్బదియేడు దేశాలు యీ పద్ధతినిఅనుసరించుచున్నవి. మరొక ఇరువది దేశాలు యీ పద్ధతి తూనికలను, కొలతలను ప్రమాణములుగా స్వీకరించియున్నవి. అందుచేత మన దేశముగూడ, యీ పద్ధతి తూనికలను, కొలతలను స్వీకరించుటవలన, అత్యంత సౌకర్యము మరియు సౌలభ్యము సమకూరగలవు. ఈ మెట్రిక్ తూనికలు, మరియు కొలతల పద్ధతిని ఆమోదించుచు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన విజ్ఞానవేత్త భారతరత్న శ్రీ సి వి రామన్‌గారు, ప్రపంచములోని అత్యధిక దేశాలు యీ పద్ధతిని అనుసరించుచున్నవనియు, స్వాతంత్ర్యము పొంది, రిపబ్లిక్‌గా అవతరించిన భారత దేశము కూడ ఇప్పుడు యీపద్ధతిని అనుసరించుట చాల సమంజసముగా నున్నదనియు, ఇందువలన జాతీయ ప్రయోజనాలకు లాభము కలుగగలదనియు ఉద్ఘాటించినారు. కావున యీ తూనికల, కొలతలపద్ధతిని విజయవంతముగా అమలు చేయుట భారత పౌరులకర్తవ్యమైయున్నది.

అభివృద్ధిప్రాజక్టులలో జరుగుతున్న పని

ఏమాత్రం సంతృప్తికరంగా లేదు

[స్వ వి]

వరంగల్లు, సెప్టెం 26

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో సమాజాభివృద్ధి కార్యక్రమం చాలా వెనుకబడియున్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో సమాజాభివృద్ధి కార్యక్రమానికి పునాదులు జరిగినవే కాని చెప్పుకోతగినంత అభివృద్ధి జరుగలేదు. రెండవ ప్రణాళికా కాలంలో ఇప్పటికి మూడు సంవత్సరములు గడిచిపోయినా సమాజాభివృద్ధి కార్యక్రమం ఎంతకంతగానే ఉంది. సమాజ వికాస కేంద్రాలు ప్రతిజిల్లాలో ఏర్పాటు చేయబడినా వాటి కార్యక్రమం ఏమాత్రం ప్రజలకు అందుబాటులో లేదనే చెప్పవచ్చు; ఇందుకు తార్కాణంగా వరంగల్లు జిల్లా కలెక్టర్ గత 5 వ తేదిన వరంగల్లు జిల్లా పత్రికా ప్రతినిధులకు నర్సంపేట బహుళార్థ సాధక సమాజ వికాస కేంద్రం యొక్క కార్యక్రమమును చూపించుటకుగాను తీసుకొని వెళ్ళినారు.

వరంగల్లు నుండి దాదాపు ఆరు గురం పత్రికా ప్రతినిధులు వాలుగు గంటలకు నర్సంపేట మల్టీపర్పస్ ప్రాజెక్టును దాని అభివృద్ధి కార్యక్రమమును చూచుటకు వెళ్ళినాము. మాతో పాటు శ్రీ అదిల్ బేగ్ జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ వచ్చినారు. మొదటవారు అగ్రికల్చరల్ ఫారమ్‌ను చూపించారు. దరిదాపు 10 ఎకరాలు సాగు చేయబడింది వరిచాలాబాగానేయున్నది. అది ప్రభుత్వ భూమి కాకపోవటంవల్ల ఒక ఎకానికి నూరురూపాయల కమతంమీద తీసుకొని సాగుచేయబడిందని తెల్పినారు.

అచ్చటనుండి ప్రాజెక్టు అధికారి కార్యాలయమునకువెళ్లినాము. కాని ఆ కార్యాలయములో ఎవరూలేరు. జిల్లా ప్లానింగ్ అధికారి శ్రీ అదిల్ బేగ్ అన్నిశాఖలఎక్స్టెన్షన్ అధికారులకు కబురుచేసినా ఎవరూ గ్రామంలో లేనట్లు తెల్పబడింది.

తర్వాత కార్పెంటర్ సొసైటి సోషల్ ఎడ్యుకేషన్, పిడబ్ల్యుడి విభాగములు సందర్శించాము. ఇక్కడ కూడా చెప్పుకోతగినంతగా అభివృద్ధి ఏమీ కానరాలేదు.

తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలగునవి సందర్శించాము. మలేరియా "కలరా" జాడ్యములుఉన్నా అక్కడి ఆరోగ్యసిబ్బంది ఏమాత్రం చర్యలు గైకొన్నట్లు కనపడదు

రైతుల అభివృద్ధికై వ్యవసాయ శాఖవారు కొద్దిగా కృషిచేసినట్లు కానవచ్చినది అయినా ఆ శాఖాలో పెద్ద చెర్వుఅయిన పాఖాల చెర్వు చానల్సు బాగుచేయని కారణంగా వందల ఎకరాలభూమి సాగుకాలేదని తెల్పబడింది. కొన్ని చెర్వులకు గండ్లు పడినందువల్లకూడా వ్యవసాయానికి ఆటంకం కలిగినట్లు భావించబడుతూన్నది.

ఖమ్మం జిల్లా రెండవ అభివృద్ధి సెమినార్ సమాజ వికాస కేంద్రంలో ఏమాత్రం అభివృద్ధి కార్యక్రమం సరిగా జరుగలేదని అనధికార సభ్యులు విమర్శించారు కరీంనగర్ జిల్లాలో కూడా ఇదే విధముగా యున్నట్లు మా విలేఖరికి ఒక కాధ్యతగల కాంగ్రెసు నాయకుడు తెలిపారు.

నల్లగొండ-ఆదిలాబాద్ మొదలగు జిల్లాలలో కూడా అభివృద్ధి కార్యక్రమ రంగం చాలా వెనుకబడి ఉన్నదని తెలుపబడింది.

గత 10 సంవత్సరములక్రితం శ్రీ వలిని యప్పుడు కాలంలో వరంగల్లు జిల్లాలో వెనుకబడిన కోయ గోండు మొదలగు ఆటవిక జాతుల సమాజాభివృద్ధికై మరియు వారి జీవన అభివృద్ధికై వరంగల్లు జిల్లా (ఖమ్మంతో సహా) లో కోయల పునరావాస కేంద్రాలు- లంబాడీల పునరావాస కేంద్రాలు నిర్మించ బడినవి. శ్రీ వలిని యప్పుడు వీటి అభివృద్ధికై చేసినకృషి చాలా ప్రశంసనీయమైనది. తర్వాత పంచవర్ష ప్రణాళిక రావటం దానితో ఆయా కేంద్రాలు, సమాజ వికాస కేంద్రాలుగా మారిపోవటం జరిగింది. మొదట యీ జిల్లాలో ముల్గు కమ్యూనిటీ డెవలప్‌మెంటు కేంద్రం ఏర్పడింది ఎన్నోలక్షల రూపాయలు వెచ్చించబడినవేకాని అభివృద్ధిమాత్రం ఎంతకు అంతగానే యున్నదని మావి లేఖరికి ఆయా గ్రామాల ప్రజలు తెల్పినారు.

ప్రభుత్వ కొక్కసంనుండి లక్షల రూపాయలు ప్రతి సంవత్సరమూ ఖర్చు అవుతున్నవేకాని ప్రజలకు వాటివల్ల ఏమాత్రం లాభం కలుగటం లేదట. వ్యవసాయాభివృద్ధికై మంచి విత్తనములు, ఆయిలు ఇంజనులు మొదలగు వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని ప్రణాళికలో రూపొందించబడినా వాటిని సకాలంలో ప్రభుత్వం సప్లై చేయలేక పోతున్నదట. దీనికి కారణం అధికారుల బాధ్యతా రహితమైన ప్రవర్తనయేనని తెల్పబడుతూంది.

ఆరోగ్య రంగంలో విద్యారంగములో కూడా ఆయా శాఖల ఉద్యోగులు రూరల్ దాయానుండి- పాల్తు విజిటర్ వరకు గ్రామాలలో ఉండి పనిచేయుటకు ఇష్టంలేక నెలలో 25 రోజులు పట్టణాలకు వెళ్ళుతున్నారని తెల్పబడింది.

విద్యారంగంలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ మరియు అతని సిబ్బందికూడా యీ విధానాలే అవలంబించు తున్నారు.

మొత్తంమీద ఒక సామాజిక కేంద్రంలోఉండే సిబ్బంది అంతా పట్టణాలలో తిరుగుటకు అలవాటుపడిన కారణంగా ఆయా కేంద్రాలలో సరిగా పనిచేయటంలేదని తెల్పబడుతూన్నది. కావుననే అభివృద్ధి కార్యక్రమం చెప్పుకోతగినంతగాలేదని కూడా భావించబడుతున్నది.

ఈ పరిస్థితులలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయా బ్లాక్ అధికారులకు ఒక నిర్ణీత సమయంలో రూపొందించబడిన కార్యక్రమం సరిగా తప్పకుండా జరుపుటకు పూనుకోవాలని హెచ్చరిచేయటం ఎంతైనా అవసరమని భావించబడుతున్నది. లేనిచో అభివృద్ధి పేరుతో జరిపే ఖర్చులు వృథాయేనని కూడా భావించబడుతూంది.

అధికారులు సరిగా తమ తమ కేంద్రాలలో పనిచేస్తూ యున్నారా లేదా! అనే విషయాన్ని తెల్సుకొని వారిని మందలించుటకు జిల్లా ప్లానింగ్ అధికారులకు ప్రత్యేకమైన అధికారాలు ఇవ్వటంకూడా ఎంతైనా అవసరమై యున్నది. ప్రస్తుతం అధికారాలు జిల్లా కలెక్టర్‌కు యున్నందువల్ల అతనికి వేరే కార్యక్రమాలు యున్నందువల్ల అభివృద్ధి కార్యక్రమాలలో తన పాత్రను సరిగా నిర్వర్తించలేకపోతూ యున్నాడు. కావున యీ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని కోరబడుతూంది.

—

మట్టితో అనకట్టలు

మాస్కో, సెప్టెంబర్ 26

పెద్దజలవిద్యుత్ కేంద్రాలకు చెందిన డాములను నూటికి 70 పాళ్ళమట్టితో నిర్మించవచ్చును. అలా నిర్మించబడే 100 మీటర్ల ఎత్తుగల అనకట్టకు కాంక్రీటుడాముకయేఖర్చులో సగం ఖర్చవుతుంది.

డాము కాంక్రీటు భాగాలతో అమర్చినిమెంటుతో అతుకుతారు అవి పెద్ద పెద్ద సెల్స్‌గా ఏర్పడతాయి వాటిలో మన్ను నింపుతారు ఇందులో 8% శాతంకంటె ఎక్కువ కాంక్రీటు వుంటదు అంటే సాధారణంగా కట్టే డాములలో వుపయోగించబడే దానిలో 2/5 నుండి 1/3 వంతన్న మాట. (—టాస్)

11 ఏండ్లగానున్న ఇండోపాక్ సమస్యలు

ఇంకా పరిష్కరించబడకపోవడం సిగ్గుచేటని

శ్రీజయప్రకాశ్ నారాయణ వివరణ

అహ్మదాబాద్, సెప్టెంబర్ 26

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న యిక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ విడిపోయి 11 సంవత్సరాలయినా ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సమస్యలు యింకా పరిష్కారం కాకపోవడంసిగ్గుచేటన్నారు. భారతదేశం యీసమస్యకు అధిక ప్రాధాన్యం నివ్వాలనీ, ఉభయదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొనాలనీ ఆయనన్నారు.

పాకిస్తాన్ ప్రజలలో అధికసంఖ్యాకులు భారతదేశంతో స్నేహంగాఉండగోరుతున్నారని ఆయనన్నారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్టీ విధానం భారతదేశానికి సరిపడదని ఆయన పునరుద్ఘాటించారు.

పర్యటనానుభవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: "నేను విదేశాలలో పర్యటించిన తరువాత అహింసావాదమే ఉత్తమోత్తమమైనదనే కృతనిశ్చయానికి వచ్చాను" అని శ్రీజయప్రకాశ్ నారాయణ నిన్న ఆలిండియా రేడియోకిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

పోలండ్, వియన్నాలలో ఆయన అనుభవాల్ని వివరించి హింసావాదం శాశ్వత పరిష్కారాల్ని సాధించలేదని ఆయనన్నారు.

—

తమిళం తెలిస్తేనే మద్రాసులో ఉద్యోగం

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, సెప్టెం 26

1958 నవంబరు 30 తరువాత తమిళంలో తగినంత విజ్ఞానంలేని వ్యక్తి మద్రాసు ప్రభుత్వ సర్వీసుకు అర్హుడు కాడని నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది.

మాతృ భాష తమిళం అయినా కాకపోయినా తమిళంమాట్లాడగలిగి, చదవగలిగి, వ్రాయగల్గిన వాడు లేక హైస్కూలులో తమిళాన్ని అభ్యసించినవాడు లేక తమిళంలో రెండో తరగతి భాషా పరీక్షలో ప్యాసైనవాడు తమిళం వచ్చినవాడుగా పరిగణించబడుతాడు.

ఇప్పటికి తమిళంలో తగు విజ్ఞానం లేని ఉద్యోగి ప్రొబేషన్ కాలంలో గాని లేక మూడేండ్లలోగా గాని రెండో తరగతి భాషా పరీక్షలో కృతార్థుడవ్వాలి.

లెబనాన్‌లో విప్లవం యిప్పుడు ముగిసింది

ఇక విప్లవకారులు ఆయుధాల్ని వర్జించి దేశాభ్యున్నతికి కృషిచేయాలి

ప్రజలకు కొత్తప్రధానమంత్రి రషీద్ కరామీ విజ్ఞప్తి

బీరుట్, సెప్టెంబర్ 26

లెబనాన్ కొత్తప్రధాని రషీదుకరామీ నేడు ఒక బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో లెబనాన్‌లో విప్లవం యిప్పుడు ముగిసిందనీ, అంతర్గత సమరాన్ని విరమించాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

"మీ ఆయుధాలన్నిటినీ క్రింద పెట్టండి"అని ఆయన విప్లవకారులకు విజ్ఞప్తి చేశారు.

లెబనాన్ ప్రజలకు ప్రయోజనాన్ని సమకూర్చే కొత్త పరిపాలన ప్రారంభమయినదని ఆయనన్నారు. ఇప్పుడిక ప్రజలలో చీలికలుంటే అదే దేశానికి ప్రమాదంగా ఉంటుంది.

ప్రెసిడెంట్ చేహాబ్ పదవీ స్వీకారం చేస్తూ చేసిన ప్రసంగంలో మన భవిష్యత్ విధానం పేర్కొన బడిందనీ, దానిని అమలుజరుపడానికి లెబనాన్ ప్రజలంతా ఐక్యం కావాలనీ ఆయన అన్నారు.

ప్రెసిడెంటు- ప్రధాని చర్చలు

నూతన ప్రభుత్వ రాజ్యాంగానికి ఫాలంగిస్టుల ప్రాతికూల్యం వలన తలెత్తిన సమస్యల పరిష్కారానికి గల మార్గాల పరిశీలనకు లెబనాన్ అధ్యక్షుడు చేహాబ్, ప్రధాని రషీద్‌కరామీ, ఫాలంగిస్టు నాయకుడు పీరీగిమయల్‌లతో గతరాత్రి చర్చలు జరిపారు.

మంత్రివర్గంలో ప్రతినిధుల్ని ఎన్నుకొనేటప్పుడు ముస్లిం, క్రైస్తవ వర్గాలకు సమాన అవకాశాలివ్వాలని వారు భావించారు.

క్రైస్తవ మంత్రుల ఎన్నికతనకు సంతృప్తిని కలిగించలేదని పీరీ గిమయల్ అన్నారు. శాంతి, సుహృద్భావాల్ని నెలకొల్పగల మంత్రివర్గం ఏర్పడగలదని తాను భావించానని కాని అలా జరగలేదనీ ఆయన అన్నారు.

లెబనాన్ ఫాలంగిస్టులు ప్రస్తుత మంత్రివర్గ నిర్మాణం కారణంగా ఏర్పడిన ఫలితాల్ని పరిశీలిస్తారని ఆయన అన్నారు.

"లెబనాన్ ప్రస్తుత అనామక పరిస్థితినుండి దానిని రక్షించే బాధ్యత నాపై పడినందుకు గర్విస్తున్నాను"అని కొత్తప్రధాని కరామీ నిన్నరాత్రిపత్రికటించారు. లెబనాన్ ప్రజల ఐక్యకృషితో దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదనే ఆశాభావాన్నిఆయన వెలిబుచ్చారు.

—

మూడుదేశాలలో ఉన్న ముగ్గురిమధ్య టెలిఫోను సంభాషణ

న్యూయార్క్, సెప్టెం 26

జవహర్లాల్ నెహ్రూ, ఆడ్లిస్ హక్సులే, థోమస్ డ్యూయాల్ మధ్య అంతర్జాతీయ టెలిఫోన్ సంభాషణ అక్టోబరు 20వ తేదీన జరుగుతుంది. ప్రధాని నెహ్రూ ఢిల్లీలోని తన ఇంటినుండి హక్సులే ఇటలీనుండి,డ్యూయా న్యూయార్కునుండి మాట్లాడతారు.

—

లెబనాను నుండి అమెరికా సైన్యం ఉపసంహరణ

అమెరికా రాయబారితో లెబనాన్ అధ్యక్షుని చర్చలు

బీరుట్, సెప్టెం 26

లెబనాన్ అధ్యక్షుడు జనరల్ చేహాబ్ అమెరికారాయబారి మిక్లోస్ టాక్, సైన్యాధిపతి జేమ్సు హాలో వేతో అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకొనే తేదీనిగురించి చర్చలు జరిపారు.

ఈవిషయమై అభిప్రాయ భేదాలు లేవని అమెరికా వర్గాలు పేర్కొన్నవి.

...—

నిర్బంధోచిత ప్రాథమిక విద్య

తృతీయ ప్రణాళికాంతానికి అమలు జరగగలదని రాంలాల్

అనంతపురం, సెప్టెం 26

ఆరునుండి 11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు నిర్బంధోచిత విద్యను కల్పించాలనే పథకాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు జరుపుతుందని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ డా॥ ఎన్.రామలాల్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు. అయితే యీ పథకం విజయం కేంద్ర ప్రభుత్వంనుండి లభించే ఆర్థిక సహాయంపై ఆధారపడిఉంటుందని ఆయన అన్నారు.

ఈ పథకానికి 48 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఈ పథకంలో పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజనం, వైద్య సహాయం బీద విద్యార్థులకు యిచ్చే ఏర్పాటు ఉంటుంది.

హైయర్ సెకండరీ విద్యాపథకం క్రమేణా అన్ని ఉన్నత పాఠశాలలోనూ అమిలు జరపబడుతుందని ఆయనన్నారు. ఆర్థిక సహాయం వస్తున్న పాఠశాలలో ముందు ప్రవేశపెట్టబడును. నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ప్రయివేటు ప్రాథమిక పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీన పర్చుకొనే కార్యక్రమం చాలవరకూ పూర్తయిందనీ, వచ్చేనెలలో యీ పథకం అనంతపురం జిల్లాకు విస్తరించబడుతుందని ఆయనన్నారు.

అనంతపురం జిల్లా బోధ పాఠశాలల ఉపాధ్యాయులకు గత మూడు మాసాలుగా జీతాలు చెల్లించబడలేదని ఆయన అంగీకరించారు. ఈ విషయమై సత్వర చర్యను గైకొనగలనన్నారు (యు-పి-ఐ-)

పశ్చిమ బెంగాల్‌లో ఆహారపరిస్థితి

అన్ని పక్షాలూ సహకరించాలని ముఖ్యమంత్రి అభ్యర్థన

కలకత్తా సెప్టెంబరు 26

పశ్చిమబెంగాల్ లో ఆహారపరిస్థితి విషమంగా ఉన్నదనీ, అందువలన యీ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వంతో ప్రతి ఒక్కరూ సహకరించాలనీముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్ నిన్న విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

"కేవలం ఒక ఉద్యమాన్ని ప్రారంభించడంద్వారా ఆహారోత్పత్తిని హెచ్చించలేం. ఆహారసమస్యను పార్టీ ప్రమేయంలేకుండాచేసి జాతీయ సమస్యగా పరిష్కరించాలనిఆయనన్నారు.

బెంగాల్‌లో కాటక పరిస్థితులు ఏర్పడకుండాచేసే నిమిత్తం పి.ఎస్.పి. మినహా మిగిలిన ప్రతిపక్షాలన్నీ సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినవి.

మైసూరులో పరిస్థితి

బెంగుళూరు, సెప్టెంబరు 26: రాష్ట్రములోని అన్ని ప్రాంతాలలో తగు తిండిగింజల నిల్వలున్నందునవ్యాపారులనుండి నిల్వల్ని స్వాధీనపర్చుకోవలసిన అవసరంలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి.డి.జెట్టి నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

...—

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల

37 గురు విద్యార్థులతో మూడవ సెషన్ ప్రారంభం

హైదరాబాదు, సెప్టెం 26

37 గురు విద్యార్థులతో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి మూడో సెషన్ నేడు ప్రారంభమైనది ఈ విద్యార్థులలో ఏడుగురు భారత ప్రభుత్వ ఆఫీసర్లు, ఆరుగురు రాష్ట్ర ప్రభుత్వాలఆఫీసర్లు, మిగిలినవారు ప్రయివేటు రంగానికి చెందినవారు ఉన్నారు.

ఈ కళాశాలలో విద్యార్థులసంఖ్యా బలం క్రమేణా పెరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ విలేఖరులకు చెప్పారు ట్రేడ్ యూనియన్ నాయకులుకూడ యీ తరగతులలో చేరాలని ఆయనన్నారు

120 కొత్త బస్‌లను ప్రవేశపెట్టనిర్ణయం

పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాల్ని ఆదుకోడానికి చర్య: శ్రీ ఎం.పి. పాయ్ వివరణ

క్రమేపీ డబుల్‌డెక్ బస్సులకు స్వస్తి

హైదరాబాదు, సెప్టెం 26

డబుల్ డెక్‌బస్‌లు అంతనిలకడ అయినవి కానందున యీక ముందు కొత్తగా అవి కొనబడవని ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ అధ్యక్షుడయిన చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం.పి. పాయ్ నేడు విలేఖరులకు చెప్పారు

పైన టెలిఫోన్ వైర్‌లు ఉండడం, యితర కారణాలవలన కొన్ని రూట్లలో యీ బస్‌లను నడపడం కష్టమవుతున్నదని ఆయనన్నారు,

డబుల్ డెకర్‌లో ఉన్నన్ని సీట్లుగల పెద్దబస్‌లను ప్రవేశపెట్టడం లాభదాయకమని భావించబడింది.

ప్రస్తుతం 25 డబుల్‌డెక్ బస్‌లు రాష్ట్ర రాజధానిలో తిరుగుతున్నవి. వాటిలో చాల బస్‌లు 'శిథిలదశలో' ఉన్నవి. వచ్చే అయిదారు సంవత్సరాలలో అవి పనికిరాకుండా పోవచ్చు.

ప్రతిబస్ యింకా ఎక్కువసారులు తిరిగేటట్లు చేయడం ద్వారా నగరంలోని ట్రాఫిక్ అవసరాల్ని తీర్చాలని కార్పొరేషన్ సంకల్పించినదని శ్రీ పాయ్ అన్నారు. 120 కొత్త బస్‌లకు ఆర్డర్ చేయడం జరిగిందనీ, మూడు రోజులకు ఒక బస్ చొప్పున యివిఅందజేయబడతాయనీ ఆయన అన్నారు. అందు అధమం 30 బస్‌లను వచ్చే రెండు నెలలలో నగర రూట్లపై పెట్టాలని నిర్ణయించబడింది. మిగిలిన వాటిలో 60కృష్ణాజిల్లాకు పంపబడును. 20 తెలంగాణ రూట్లకు వినియోగించబడును

కార్పొరేషన్ షేరుపెట్టుబడికి రైల్వేబోర్డు రు. 150 లక్షల్ని యిస్తుందని ఆయన అన్నారు. ఈ డబ్బు చేరగానే రాష్ట్రంలో బస్ సర్వీసుల విస్తరణకు మరికొన్ని కొత్త బస్‌లు కొనబడును. (యు-పి-ఐ)

ఫార్మోజాలో ప్లెబిసైటు జరపాలని గైటుస్కెల్

అంతవరకూ సమితికంట్రోలులో ఉండాలి

లండన్, సెప్టెం 26

ఫార్మోజాను ఐక్యరాజ్యసమితి కంట్రోలు క్రిందికి తేవాలనీ, ఫార్మోజా వారు తమ భవిష్యత్తును నిర్ణయించుకోడానికి ప్లెబిసైటుజరపాలనీ బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు గైటుస్కెల్ అన్నారు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన జాతీయ చైనా అధ్యక్షుడు చాంగ్ కై షేక్‌ను తొలగించాలనీ, ప్రజా చైనాను సమితిలో చేర్చుకోవాలనీ అన్నారు. క్విమోయ్ ప్రజాచైనా అంతర్భాగమేనని ఆయనన్నారు.

—

కార్పొరేషన్ సహాయతా నిధి

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌చే ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెం 26

కార్పొరేషన్ రిలీఫ్‌ఫండ్‌పేర హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రు 10 వేలతో ఒక సహాయతా నిధిని ఏర్పాటు చేసినది.

ఈ నిధ

మహత్తరమైన 4 వ సంయుక్త వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును.

ప్యాలెస్ కమల్

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) (ప్రికాష్ పిక్చర్స్ విడుదల)

అద్భుతమైన 6 వ సంయుక్త వారం

కుటుంబములకు అత్యుత్తమ కథావస్తువు.

పుష్ప పిక్చర్స్ వారి

* ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్, పద్మిని, బేబిదేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం: రవి.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) విజయరిలీజ్.

విజయవంతమైన 12 వ వారము

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన.

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 8-30 గం॥

(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

గేవాకలర్ నృత్యములతో నిండిన

ఫిల్మిస్థాన్ వారి

హం భి-కుచ్-కమ్-నహి

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్, పి. కైలాస్.

దర్శకత్వం: రామన్‌లాల్ దేశాయ్. సంగీతం: యస్. డి. బతిష్.

తరువాతి మార్పు:

దిల్‌షాద్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(CIMA) ఫిల్మిస్థాన్ రిలీజ్.

4 వ సంయుక్తవారము

బిమల్‌రాయ్ పొడక్షన్స్

"మధుమతి"

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జానీవాకర్ ప్రాణ్, జయంత్, తివారి, తరుణ్ బోస్.

దర్శకత్వం: బిమల్‌రాయ్. సంగీతం: సలీల్ చౌదరి.

ప్యారడైజ్ & జమ్‌ఖుడ్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

రేడియో సిలోన్ నుండి ప్రతి ఆదివారము ఉ॥ 9-15 గం॥ మరియు ప్రతి గురువారము రాత్రి 8-0 గం॥ కథ, రికార్డులు వినండి.

రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

రెగ్యులేటెడ్ మార్కెట్ల అధికారులకు శిక్షణ

హైద్రాబాద్, సెప్టెం 26

మార్కెట్ కమిటీల కార్యదర్శులు, రెగ్యులేటెడ్ మార్కెట్ల సూపరింటెండెంట్లకు శిక్షణ యిచ్చుటకు ఉద్దేశించిన పథకంలో హైదరాబాదు కేంద్రంలో రెండవ బట్టు శిక్షణ శిబిరానికి సెప్టెంబరు 18 వ తేదీన భారత ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు శ్రీ ఆర్. టి. మీర్చందని ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ రాయ్ పృథ్వీరాజ్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా ప్రభుత్వాలచే పంపబడిన అభ్యర్థులకు స్వాగతమిస్తూ, స్టేట్ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ సి అణ్ణామలై దేశంలో వివిధ ప్రాంతాలలో రెగ్యులేటెడ్ మార్కెట్లు ఎక్కువగా ఏర్పడటం అవసరమనీ, రైతులకూ, వినియోగదార్లకూ అవి బాగా ఉపకరించగలవనీ పేర్కొన్నారు. శిక్షణ కోర్సులో సిద్ధాంత ప్రత్యక్ష రూపాలలో శిక్షణ చేర్చబడిందనీ, వీటివల్ల శిక్షితులు తమ పూర్తి బాధ్యతలను గుర్తించగలరని పేర్కొన్నారు. శ్రీ మీర్చందనీగారు ప్రసంగిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రెగ్యులేటెడ్ మార్కెట్ల పాత్రను వివరించారు. మార్కెటు రుసుములు తగ్గించుటలో మార్కెట్లు కొంత పనిచేసినా, హాట్లు, ఫర్దీవంటి అక్రమ విధానాలను ఆయన విమర్శించారు. బహిరంగ వేలం పద్ధతి అన్ని మార్కెట్లలో ప్రవేశపెట్టడం అత్యవసరమని ఆయన సూచించారు.

శ్రీ పృథ్వీరాజ్ తమదేమే అధికోత్పత్తి ద్వారా ఆహార పదార్థాలలో దేశంలో స్వయం సమృద్ధి సాధించవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు.

సరియైన మార్కెటింగువల్ల రైతులలో ఉత్సాహంకలిగి, అధికోత్పత్తికి దారి సుగమమవుతుందనీ, రైతులకు సక్రమమైన ధరలు రాబట్టడానికి రెగ్యులేటెడ్ మార్కెట్లు తోడ్పడగలవనీ ఆయన సూచించారు.

శిక్షణ కేంద్రం మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటశాస్త్రివందన సమర్పణచేశారు.

శాంతిభద్రతలపై కమ్యూనిస్టు పార్టీ తీర్మానాలు

కర్నూలు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం నిరసన

కర్నూలు, సెప్టెం 26

కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యాలయములో గత ఆదివారంనాడు కర్నూలు టౌను కాంగ్రెసుసంఘ కార్యవర్గకమిటీ సభ్యుల సమావేశము పట్టణ కాంగ్రెసుసంఘ అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగి యీ మధ్య కమ్యూనిస్టు పార్టీవారు రాష్ట్రమునందు శాంతి భద్రతలను గురించి ఆందోళన వ్యక్తపరుస్తూ చేసిన తీర్మానములను నిరసించారు.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా రాయలసీమ కర్నూలుజిల్లాలో శాంతి భద్రతలను గురించి కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానములు బాధ్యతారహితముగాను, సత్యదూరముగాను, కేవలము కాంగ్రెసు ప్రభుత్వము పై దుష్ప్రచారముగను నున్నవని యీ సమావేశంలో తీర్మానించబడింది కేరళ రాష్ట్రములో కమ్యూనిస్టుప్రభుత్వపు అల్లకల్లోలములు దౌర్జన్యములను అరాచక పరిస్థితులను కప్పిపుచ్చుటకొరకు యిటువంటి ప్రచారము చేయుటకంటే గత్యంతరము లేదని భావించి చేసిన తీర్మానమేనని స్పష్టమగుచున్నదనికూడా పేర్కొనబడింది వ్యక్తిగత గ్రామ కక్షలవల్ల జరుగు హత్యలు దౌర్జన్యములు కాంగ్రెసువారికి అంటగట్టుట శోచనీయము. కమ్యూనిస్టు పార్టీవారు చేసిన గాజున కృత్యములే కనిపిస్తున్నవి. కర్నూలు పట్టణము హోటల్‌లో జరిగిన ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ నారాయణరెడ్డిగారు సుమారు 50 మంది ప్రజల మధ్యమున నిదురించుచుండిన సమయమున కమ్యూనిస్టు పార్టీకి చెందిన మిడుతూరు వెంకటస్వామి తన అనుచరులు కలిసి చేసిన హత్య కమ్యూనిస్టుపార్టీకి సంబంధము లేదా? అందుకొరకు మాజీ కమ్యూనిస్టు ఎం-ఎల్-ఏ చంద్రా పుల్లారెడ్డి చందాలు వసూలుచేసిన విషయము ప్రభుత్వానికి ప్రజలకు తెలిసినఅంశమే అనికూడా తీర్మానంలో ఉదాహరించబడింది.

మైనర్ ఇరిగేషను పనులకై 121 లక్షలు

ఆంధ్రలో రు. 61 లక్షలు, తెలంగాణలో రు. 60 లక్షల ఖర్చు

హైద్రాబాదు, సెప్టెం 26

1958-59 సంవత్సర కాలములో మైనర్ ఇరిగేషన్ పనులకు రు. 134 లక్షల 14 వేలు కేటాయించబడినవి అందు రు. 61.32 లక్షలు ఆంధ్రలో, రు. 59.82 లక్షలు తెలంగాణలో ఖర్చు చేయబడును. వొలిగెడ్డఆనకట్టబాపట్ల బ్లాక్ గన్నవరం భూమి కోలనైజేషన్ మున్నగువథకాలు యిందు చేరి ఉన్నవి.

కొత్త మైనర్ ఇరిగేషన్ పథకాలు, చెరువుల మరమ్మతులకు రు 10లక్షలు కేటాయించబడినవి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో 50 ఆర్టీషియన్ బావుల త్రివ్వకానికి రు. 1 లక్ష అప్పులుగా యివ్వబడును. ఇదిగాక ఆంధ్రప్రాంతంలో 1576 బావుల త్రివ్వకానికి 11 లక్షల 60 వేల రూపాయలు కేటాయించబడినవి. తెలంగాణలో ఇరిగేషన్ చెరువుల మరమ్మతుకు 201 లక్షల రూపాయలు కేటాయించ బడినవి.

సహకార సేద్యాన్ని ప్రయోగించి చూడాలి

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వివరణ

హైద్రాబాద్, సెప్టెం 26

ఖమ్మం నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నుకోబడిన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాం) యిటీవల తన నియోజక వర్గంలో తాను జరిపిన 'పదయాత్ర' అనుభవాల్ని వివరిస్తూ సేద్యార్హమైన బంజరు భూముల్ని యివ్వాలనికోరుతూ చాలమంది తనకు విజ్ఞప్తులు చేశారన్నది.

భూమిదాహం అనేది అంతగా లేదనీ, అంతా అతిశయోక్తిగా చెప్పబడుతున్నదనీ యిటీవల రాష్ట్ర శాసనసభలో భూమి పరిమితిబిల్లుపై జరిగిన చర్చలో కొందరు సభ్యులు పేర్కొనడాన్ని ఆమె ఖండించినది.

సహకార సేద్యాన్ని ప్రయోగించి చూడకుండా అది మంచిదికాదనిత్రోసివేయడం సరికాదని ఆమె అన్నది. ప్రభుత్వ బంజరు భూముల్ని భూములు లేని వారికివ్వాలని నిర్ణయించడంతో ఆ భూముల సద్వినియోగానికి సహకార సేద్యమే మంచిమార్గమని ఆమె అన్నది.

అస్పృశ్యత యింకా గ్రామాలలో ఉన్నదనీ హరిజనులూ తమ హక్కుల్ని గుర్తిస్తున్నారనీ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పేర్కొన్నది.(ఎ-ఎన్-ఎస్)

పంచాయతీ సమితుల సభ్యులకు శిక్షణ శిబిరం

రాజేంద్రనగర్‌లో శ్రీవి బి. రాజుచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, సెప్టెం 26

పంచాయతీ సమితి సభ్యులకు శిక్షణ యిచ్చుటకై రాజేంద్రనగర్‌లో ఏర్పాటు అయిన శిక్షణ శిబిరానికి సెప్టెంబరు 22వ తేదీన ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరం రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడింది. తెలంగాణా ప్రాంతానికే యిది ఉద్దేశింపబడింది. ఆంధ్రప్రాంతానికి పామర్లకోటలో ఒక శిబిరం ఏర్పాటు చేయబడింది. రాజేంద్రనగర్ శిబిరంలో శిక్షణకు వచ్చిన మొదటి జట్టులో 25 మంది సభ్యులున్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల భవిష్యత్తు పూర్తిగా గ్రామాలలోని అనధికార నాయకుల చేతుల్లోనే వున్నదని తమ ప్రారంభోపన్యాసంలో మంత్రి పేర్కొన్నారు. "ప్రపంచ రంగంలో ప్రజాస్వామ్యానికిది పరీక్షా సమయం. ప్రజల దారిద్ర్యాన్ని ఇది నిర్మూలించగలదా అనే విషయం తేలాలి. ఈ సవాలును భారతదేశం సంతోషంగా స్వీకరించింది కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలలో మనం సాధించే విజయాలను యావత్ప్రజాస్వామ్య ప్రపంచం హర్షిస్తుంది. ప్రపంచం అంతా భారతదేశం వైపు చేయికండ్లతో చూస్తూన్నట్లే, మిగిలిన భారత దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తూన్నది. అందువల్ల పంచాయతీసమితులు ఎంతో బాధ్యత వహించి, ప్రధాన పాత్ర నిర్వహించాలి. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా వుండటం, పట్టువిడుపులు తెలిసి పనిచేయటం అవసరమే. కానిఅంతకంటె ప్రజాస్వామ్య సంస్థలు సమర్థంగా నిర్వహించబడటం మరీ ముఖ్యం. అందువల్ల యిక మీద వాటి నిర్వహణకు, నిజాయతీకి అధిక ప్రాధాన్యం వుంటుంది. ప్రజల యిష్టానిష్టాలనుబట్టి అది పనిచేయాలి. అందువల్ల ప్రజాప్రతినిధుల విషయాలు చక్కగా తెలిసిన వారై ఉండటం అత్యవసరం" అని శ్రీ రాజు పేర్కొన్నారు.

ఈ శిబిరం అందుకు ప్రారంభచర్యగా ఉపకరిస్తుందని చెప్పి యీ సౌకర్యాన్ని శిక్షితులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అగ్ని ప్రమాద నివారణ సప్తాహం

దేశ వ్యాప్తంగా నవంబరు 1 నుంచి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

ఈ సంవత్సరం నవంబరు 1 నుంచి 7 వ తేదీవరకూ దేశమంతటా అగ్ని ప్రమాద నివారణోత్సవ సప్తాహం జరుగుతుంది. ప్రతి ఏడూ దీపావళికి ముందు జరిపే యీ వారోత్సవ ఉద్దేశం అగ్ని ప్రమాదాలకుగల కారణాలూ, నిరోధక చర్యలూ ప్రజలకు తెలియజెప్పడం.

ఫిల్ముల ద్వారానూ, రేడియో ద్వారాయింకాఇతర మార్గాలలోనూ, ప్రజలకు యీ విషయంలో పరిజ్ఞానం కల్పిస్తారు. పెద్ద పెద్ద నగరాల్లో అగ్ని నిర్వాపకదళాలుప్రదర్శనాల ద్వారా ప్రజలకు ఎన్నో విషయాలు తెలియజేస్తారు.

ఈ దేశంలో ప్రతి ఏటా కోట్ల రూ. ల ఆస్తి పాస్తులు అగ్ని ప్రమాదాలద్వారా నాశనమవుతున్నాయి. మరొక భవనాల్లో జరిగే అగ్ని ప్రమాదాలలో ప్రతి మూడింటిలోనూ, కనీసం రెండైనా కేవలం అజ్ఞానంవల్ల కలుగుతున్నాయని ప్రతి ఆరు ప్రమాదాలలోనూ, ఒకటైనా ఎలెక్ట్రిసిటికి సంబంధించిన వ్యవహారంలో జాగ్రత్త లేకపోవడంవల్లనదనీ, ప్రతి నాలుగు ప్రమాదాలలోనూ, ఒకటైనా వేడిచేసే పద్ధతులలోవున్న అజాగ్రత్తవల్లనదనీ తెలుస్తోంది.

ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు అగ్ని ప్రమాద నివారణ స్థాయీ సంఘ మొకటుంది. 1956 జూలైలో కేంద్ర దేశాంగ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన జాతీయఅగ్నినిర్వాపక కళాశాల ప్రస్తుతంనాగపూరులోవుంది. యిప్పటివరకూ సుమారు 150 మంది ఉద్యోగులకు దీనిలో శిక్షణ యివ్వడమైంది. ఈ ఉద్యోగులు వివిధ మంత్రిత్వ శాఖలవారు, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చినవారు

జగ్గయ్యపేట, బొబ్బిలిలలో సంగీత వాద్యాల ఉత్పత్తి కేంద్రాలు

హైద్రాబాద్, సెప్టెం 26

ఈ సంవత్సరం రు 10 వేల ఖర్చుతో బొబ్బిలిలో ఒకటి, రు. 8 వేల ఖర్చుతో జగ్గయ్యపేటలో ఒకటి మొత్తము రెండు సంగీత వాద్యాల ఉత్పత్తి కేంద్రాల్ని నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినది.

రేడియో

హైద్రాబాద్ - ఎ

ఆదివారం, సెప్టెంబర్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాత్రసంగీతము: నిలయ విద్వాంసుడు 8-00ఆట-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీసంగీతపాఠం, 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ) సుగమ్ సంగీత్ (ఎ-భ), 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ), 9-45 నేటి వినోద కార్యక్రమము దేవుడు మేలుచేస్తే నాటిక రచన: పి-వి- రామచంద్రమూర్తి, పాట, రైలు ప్రయాణం, రూపకము రచన: ఎస్. లింగమూర్తి, 10-15 ప్రణాళిక ప్రగతి నివేదిక, 10-20 లలిత్ సంగీత్ (ఎ-భ), 10-30 కె- పుష్ప. 11-00 శంకర్ రావు: సితార్, 11-20 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 మరాటీ కార్యక్రమం, 1-45 విరామ సంగీతము (భ), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ). 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 బాపూరావు జోషీ: హిందూస్థానీ గాత్రసంగీతము 8-30 ఢిల్లీనుండిరిలే, 8-45 రేడియో వార్తావాహిని, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి ముట్నూరి కృష్ణారావుగారి కళాశిల్ప విమర్శకత ప్రసంగము కమలాకర వెంకటరావు (విజయవాడ నుండి రిలే), 9-45 డి. సుశీల: గీతావళి (ఎ-భ). 10-00 కె-పుష్ప, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైద్రాబాదు- ఎ వలె, 8-15 వయొలిన్; నిలయవిద్వాంసుడు 8-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

9-00 ఎస్. సూర్య నారాయణ రాజు.9-45వ యొలిన్:నిలయవిద్వాంసుడు, 10-15 హైద్రాబాద్ ఎ వలె, 11-30 ప్రసార సమాప్తి.

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వలె, 2-10 నాదస్వరం (భ), 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 9-15 వాద్యసంగీత్ (భ), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: రామదాసుకీర్తనలు7-00 తె-వా. 7-15 టి-ఆర్- మహాలింగం: వేణువు(ఎ-భ), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 మంచాకిని సంస్కృతకార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే), 8-45 ప్రసారసమాప్తి-

మ॥ 1-00 ఎ ఐ ఆర్ వాద్య బృందము, 1-30 బడే గులామ్ అలీఖాన్ (భ). 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ఆకాశవాణి రికార్డులు, 2-20 బాల వినోదం (హైద్రాబాద్ నుండి రిలే)3-00వాతావరణసూచన,సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, పరుసవేది యక్షగానం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము పరుసవేది యక్షగానం, 7-30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7-40 సుగమ్ సంగీత్: బి. రవీంద్రనాథ్, 8-00 సుసర్ల శివరామ్, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 ఎం-ఎల్- వసంతకుమారి (భ), 9-00 ఆం-వా 9-15 సుగమ్ సంగీత్ బి- రవీంద్రనాథ్, 9-30 రసమయి ముట్నూరి కృష్ణారావుగారి కళాశిల్ప విమర్శకత ప్రసంగము కమలాకర వెంకటరావు. 9-45 ఎన్. కేశి: వేణువు (భ), 10-00సుసర్ల శివరామ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దయచేసి ఈ ప్రకటనను కత్తిరించి, తరువాత గమనింపుకొరకు ఉంచుకొనండి.

A.SPILIC-AS10 Telugu

మీ పట్టాలను గురించి బాగా శ్రద్ధ వహింపనివ్వండి

లైఫ్ ఇన్‌సూరెన్స్ కార్పొరేషన్ తమ పట్టా-గమనింపు శాఖను బాగా బలపరచి వుంది. తమ పట్టాదారుల గురించి తగిన శ్రద్ధ వహించుకొరకు ఎప్పటికంటె ఉత్తమ పై విచారణ యేర్పాట్లు చేసియున్నది.

కార్పొరేషన్ మీ ప్రయోజనాల్ని రక్షింపవలసినచో, పట్టాదారులుగా వున్న మీ సహాయం అత్యవసరం....ఈ క్రింది నియమాల్ని పాటించడం ద్వారా వారికి మీరెంతో సాయపడగలరు:

మీ పట్టాగురించి పత్రవ్యవహారం జరుపు సందర్భంలో లేదా మీ ప్రీమియములను చెల్లించునప్పుడు

.. .. మీ పట్టా నెంబరు తెలియపరచండి.

.. .. ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు లేదా మీకు పట్టా జారీ చేసిన ఏజెంటు పేరు పేర్కొనండి.

మీ ప్రీమియములను తప్పనిసరిగా చెల్లించవలసిన చోటు

.. .. ఎల్.ఐ.సి. వారే మీకు పట్టా జారీ చేసియున్న యెడల, మీ ప్రీమియములను యెప్పటివలె పుచ్చుకొను ఎల్.ఐ.సి. బ్రాంచి ఆఫీసుకు

లేదా .. రాష్ట్రీకరణానికి ముందు మీకు పట్టా జారీ చేసిన ఏజెంటు యొక్క బ్రాంచి యూనిట్టుకు

మీ ప్రీమియములను అధికారం పొందిన బ్యాంకుద్వారా చెల్లించునప్పుడు, ఈ క్రింది విషయాల్ని మరవకండి:

.. .. మీ పట్టా నెంబరు

.. .. చెల్లింపు విధానము

.. .. మీకు పట్టా జారీచేసిన కంపెనీ లేక ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు.

ఆలస్యమవుతుంది

.. .. ప్రీమియములను పై పేర్కొన్న చోటలో తప్ప మరెచ్చట చెల్లించినా, రసీదుల రవాణాలో—

.. .. మీ పట్టా నెంబరు, మరితర వివరాలు తెలియపరచనియెడల, మీకు బదులు వ్రాయడంలో, మీ పత్ర వ్యవహార విషయాల్ని గమనించడంలో.

మీ సహకార సహాయాల్ని కార్పొరేషన్ ఎంతో మెచ్చుకుంటుంది. తద్వారా మీ పట్టాను గురించి యెక్కువ శ్రద్ధ వహించటానికి అవకాశం కలుగుతుంది.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

చిట్ టెండరు నోటీసు

1. సీలు వేసిన టెండర్లు శ్రీ గోదావరి ఈస్టరన్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే 25-10-58 సాయంత్రం 4 గం॥ వరకు ధవళేశ్వరంలో వారి ఆఫీసులో తీసుకొనబడును.
2. పని పేరు:- కాకినాడలో ఆంధ్ర పోలో టెక్‌నిక్ స్కూలులో పరిశోధనాలయము, చిత్రలేఖ నాలయము కట్టుట.
3. ధరావత్తు సొమ్ము రూ. 4500
4. టెండరు ఫారము ఖరీదు- రు. 10-20 (వాపసు చేయబడదు.)
5. టెండరు ఫారము - కేటు
6. టెండరు ఫారములు 15-10-48 నుంచి శ్రీ గోదావరి తూర్పు డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరువారి ఆఫీసునందు అమ్మబడును.

ధవళేశ్వరం 17-9-1958 } సూపరింటెండింగ్ ఇంజనీర్ ధవళేశ్వరం సర్కిల్

సెక్రెటరీ, ప్రయివేట్ ఎస్టేట్

హెచ్. యి. హెచ్. ది నిజామ్ వారి ఉత్తరువు ప్రకారము హైద్రాబాద్ లాండ్‌బజార్ ముఖ్య వ్యాపార కేంద్రమున, కీర్తిశేషులైన రెండవ సంసామ్‌ముల్‌ముల్కుకు సంబంధించినవి నెంబర్లు 1294 నుండి 13 3 మరియు 1307 రెండంతస్తులవి 11 మళ్లీలు.

1958 అక్టోబర్ 2 తేది గురువారం ఉ॥ 10.0 గం॥ మహత్తర వేలం అమ్మకము జరుపబడును.

(11) మళ్లీలు ఐ. జి. రు. 195/3/9 కిరాయి పచ్చుచు పై భాగములు ఖాళీగాయున్నట్టి వాటిని వేలం ప్రదేశమున ఎక్కువ పాటదారునికి తుదినిర్ణయముగా అమ్మబడును.

వివరములు గల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్, దివాన్ దేవిడి,

హైద్రాబాద్-(దక్కన్) ఫోన్ : 6111.

ఉషా కుట్టుమిషనులు

నగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

నవీన ఆకర్షణీయ సులభమైన, వాయిదా పద్ధతులలో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు: ది తైజ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్-కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రీ, హైద్రాబాద్, A. A.) ఫోన్: 5118

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6415

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

హైదరాబాద్‌కు

మరియొక పర్యాయము రాక మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత భిషగ్వరుడు.

"నవరత్న కల్ప"

కనిపెట్టినవారు

హైదరాబాదు(తిరుగుప్రయాణములో) నందు ప్రతి నెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరువు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

డాడ్జ్, ఫియట్ మరియు లాంబ్రెట్టాలకు

ఫ్యాక్టరీ శిక్షణ పొందిన పనివారలచే మంచి సేవ చేయబడును.

దయచేయండి:

బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్

గిన్‌వాలా బిల్డింగ్స్, మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

లాంబ్రెట్టా & హిలర్ ఆటో రిక్షా.

పూర్వపు స్టాక్ ఛాసిస్ లభించును, సికింద్రాబాద్

టెలిగ్రాఫ్ "సైక్లోస్టర్స్" ఫోన్, 6891.

నేటిరాత్రి నేటిరాత్రి

అరుణా ఫిలిమ్స్‌వారి

బొమ్మలపెండ్లి

తా॥ జమున, శివాజీగణేష్ మరియు యస్. వి. రంగారావు.

షీష్ మహల్ అమీర్‌పేట్.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

పూర్వము జంటనగరములలో శతదినోత్సవము జరుపుకొన్న ఉత్తమ చిత్రము.

శోభనాచల

"కిలుగుజ్జం"

(మిక్కిలి క్రొత్త ప్రింటు)

తారలు: నాగేశ్వరరావు, అంజలి, కన్నాంబ, రేలంగి తదితరులు.

మినర్వా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

(CIMA)

ప్రజలకోరికపై మరియొక వారము ప్రదర్శించబడును.

పక్షిరాజావారి

అగ్గిరాముడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, రేలంగి.

ప్రభాత్ - హైదరాబాద్.

రోజు 3 ఆటలు:- 2-45, 6-0 9 30 గం॥

(BAHAR)

ప్రాజక్టుల ఆర్థిక వ్యవహారాల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

పార్లమెంటు సలహాసంఘం ఇరిగేషన్, పవర్ ప్రాజక్టుల ఆర్థిక వ్యవహారాలనూ విధానాలనూ పరిశీలించాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం అధ్యక్షతలోనున్న సమావేశమైన సలహాసంఘంలో అభిప్రాయం వెలిబుచ్చబడింది.

ఎంపిలు ప్రధాన ఇరిగేషన్ ప్రాజక్టులను సందర్శించాలనే సూచన చేయబడింది. ప్రభుత్వం యిందుకు అన్నివిధాల ఏర్పాట్లనూ కావిస్తుందని ఉపమంత్రి బైకుంఠలాల్ మోధి అన్నారు. ఒరిస్సా, బొంబాయి, ఆంధ్రప్రదేశ్‌లలోని నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధిపై చర్చ జరిగింది.

శ్రీ మున్నాలాల్ సంస్కృత కళాశాల

హైదరాబాద్, సెప్టెం 26

"శ్రీ మున్నాలాల్ సంస్కృత కళాశాల" డిప్లొమా తరగతి విద్యార్థియైన కె. రామచంద్రారెడ్డి అకస్మాత్తుగా జ్వరగ్రస్తులై అశాల మృత్యువుకు గురియైనందుకు సంతాప సూచకముగా కళాశాలలో నోక సానుభూతి సభ జరుపబడినది. తరువాత ప్రభావాచార్యులు ఒక రోజు సెలవు ప్రకటించినారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక

అకాడమి కార్యాలయం సచివాలయ భవనంలోనుండి సెప్టెంబరు 20 వ తేదీ నుండి యం.యల్.ఎ. క్వార్టర్స్ 'బి' బ్లాకులో 8 వ నెంబరు గదిలోనికి మార్చబడింది.

అకాల వార్ధక్యాన్ని అరికట్టే పద్ధతులు

కీవ్, సెప్టెం 26

అకాలవార్ధక్యాన్ని అరికట్టే పద్ధతులను కనుగొనేందుకై ఒక శాస్త్రవిజ్ఞాన పరిశోధనా సంస్థ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో నెలకొల్పబడింది ఈ దేశంలోగల యిటువంటి సంస్థలలో యిది రెండవది. మూడవ సంస్థ త్వరలోనే బైలో రష్యా రాజధాని మిన్‌స్క్‌లో ప్రారంభ మవుతుంది.

సోవియట్ దేశంలో, శరీరశాస్త్రజ్ఞులు, వైద్యశాస్త్రజ్ఞులు, మనస్తత్వశాస్త్రజ్ఞులు, శస్త్రవైద్యశాస్త్రజ్ఞులు తదితర అనేక వైద్యశాఖలకు చెందిన శాస్త్రజ్ఞులు దీర్ఘజీవనం గురించిన సమస్యలను పరిశోధిస్తున్నారు. వృద్ధులలో తరుచుగా వచ్చే రక్తనాళాలకు సంబంధించిన వ్యాధిని గూర్చి కొందరూ, వృద్ధాప్యంలో నాడీ వ్యవస్థనుగూర్చి కొందరూ పరిశోధన సాగిస్తున్నారు. సహజ వార్ధక్యానికి సంబంధించిన శారీరక విషయాలు, అకాల వృద్ధాప్యానికి పరిసరాల ప్రభావం, మధ్యవయస్కులలోనూ, వృద్ధులలోనూ వచ్చే అనేక వ్యాధులకు కారణాలు మొదలైనవాటి గురించి పైసంస్థలు పరిశోధనచేస్తాయి. అయితే, వృద్ధాప్యంలో వచ్చేవ్యాధుల నిరోధం, చికిత్సలగురించి ప్రధానంగా కృషిజరుగనుంది.

సోవియట్ దేశంలో 80,000 మందికి పైగా శత వృద్ధులున్నారు. విప్లవానికి పూర్వపు పరిస్థితితో పోల్చితే యీనాడు సగటు ఆయుర్దాయం రెండింతలయి, 54 ఏళ్ళకు చేరుకుంది.

వనపర్తి ఎం.ఎల్.ఏ. శ్రీ పద్మనాభరెడ్డి పదయాత్రి

వనపర్తి, సెప్టెం 26

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఆదేశానుసారం, శాసనసభ్యులు శ్రీ యం. పద్మనాభరెడ్డి అక్టోబర్ 2 వ తేదీన వారి స్వగ్రామమైన శంకిరెడ్డి పల్లెయందు గాంధీజయంతి ఉత్సవము నందు పాల్గొని, అదే దినమునుండి 10వ తేదీవరకు పెద్దగూడెము, గుమ్మడము, అడ్డాకుల మరియు కొత్తకోట మండలములందు పదయాత్ర పల్సబోవుచున్నారు. వారివెంట వనపర్తి టి సి సి. కార్యవర్గ సభ్యులగు శ్రీ యస్. శాశాచార్యులుకూడ పదయాత్రయందు పాల్గొందురు.

నేటి మార్కెట్ ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, సెప్టెంబరు 26

120 - పౌండ్లు. పల్లాఒక్కంటికి		
కొడ్డుబియ్యం	54-8-0	57-0-0
నెంబర్లు కొ॥	57-0-0	59-8 0
పాంబర్లు కొ॥	65-8-0	69-0-0
రూకలు	32-0-0	40-0-0
వరంగల్ సాంబా	68 8-0	7[illegible]-0-0
కందులు పెద్దవి	63-0-0	65-0-0
కందులు చిన్నవి	52-0-0	58-0-0
మినుములు	49-0-0	50-0-0
పెసలు	57-0-0	57-8-0
శెట్లం	48-0-0	52-0-0
పెసట్లు కొ॥	50-4-0	53-0-0
తెల్లజొన్నలు	41-0-0	42 8-0
పచ్చజొన్నలు	39-0-0	39-8 0
మిరపకాయలు	170-0-0	22 -0-0
పసుపు	57-0-0	58-0-0
వుల్లిగడ్డ కొ॥	18-0-0	26-0-0
చింతపండు కొ॥	62-0-0	78 0-0
వల్లపులువలు	58-8-0	60-8-0
తల్లిపువ్వులు	100-0-0	110-0-0
సద్దలు		40-0-0
శోధన్ శక్కర (సం॥18)		105-8-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	75-0-0	82-0-0
పెసగపప్పు	68-0-0	69-0-0
పెసరపప్పు	80-0-0	84-0-0
మినుపపప్పు		70-0-0
లంకపిండి	72-8-0	78-0-0
ఆముదాలు	64-0-0	65-0-0
12 పౌండ్ల మణుగు		
అల్లం	5-0-0	7-0-0
తెల్లిగడ్డ	10-8-0	12-8-0
పల్కు నూనె		18-0-0
ఆలుగడ్డలు		5-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుతో వచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4990

హైదరాబాదు,	సెప్టెంబరు 26
బంగారం	107-4-0
ఆభోక్ ఫీపులు	107-12-0
నవరణ	71-8-0
వెండి 100 తు.కి॥	185-8-0
చిల్లర	1-14-0

లేఖావళి

ప్రణాళికా విజయాన్ని సాధించే మార్గం

ఆర్యా!

ఇండియా వ్యవసాయక దేశమయినందున భూములపై వంటలధికముగా పండించుట తప్పనిసరి వ్యవసాయమునకు అవసరమయిన వివిధ రకముల సహకారములు ప్రభుత్వ రంగము నుండి మరియు ప్రైవేటు రంగము నుండి లభింపవలసియుండెను. కాని మార్కెట్టులో వ్యవసాయక పరపతి పూర్తిగా నశించినది, అందుకుకారణం భూమి యొకరి సొత్తు కాదని నిర్వచనము ప్రారంభమయినందున, గతంలో కాషరీశ్యాగాని, మానసిక రీశ్యాగాని స్థిరాస్తియని చెప్పబడునది భూమిమాత్రమే. కాని నేడుతద్వ్యతిరేకముగా చరాస్తులకు ప్రాముఖ్యమధికమయియున్నది

భూమిపరిమితి నిర్ణయం సహకార సేద్యంపై ప్రభుత్వ దృక్పథం చూసిన రైతు లోకము తమ సంపదను అతి అవావృష్టులకు బలిచేసి తమకష్టమంతయు భూమిపై పెట్టుట సమంజసము కాదని, తమ దృక్పథమును బస్తీల వైపుకు మరలించుకొని తమ బిడ్డలకు విద్యచెప్పించుకొనుచుపవ్యాపారమో లేక పరిశ్రమాగారమో నెలకొల్పి లేక ఇండ్లుకట్టించుకొని అద్దెలు గడించుటయో డబ్బుగల రైతులు చేయుచున్నారు మధ్యతరగతి రైతుకుటుంబములు తమకువున్న భూములుకుదవపెట్టియయినను తమ బిడ్డలకు యస్. యస్ యల్.సి వరకు చదివించివపోలిసు కానిస్టేబులుగనో, బడిపంతులుగనో చేస్తాంచుకొనుచున్నారు. ఇట్టి గందరగోళమంతయు గతములో భూమిపై యున్న రైతుహక్కు నశించగలదనే వాదనతో బయలుదేరినది. నేడుఅధిక ఆహారోత్పత్తితో దేశంసుఖిత్వము కావలయునన్న భూములను మెట్టపల్లములు చదును చేయవలసిన అవసరము ఎంతయో యున్నది. పొలములకు వెళ్ళుమార్గములు నిర్మించుట, భూములు దున్నుట, కట్టలుపోయుట అతి త్వరితగతిని సాగించినచో దేశము సస్యశ్యామలము కాగలదు. అందుకుగాను ప్రతి రాష్ట్రములో ట్రాక్టర్సు తయారుచేయు ఫ్యాక్టరీలను వెలకొల్పి ఆహారోత్పత్తిచేసి ప్రతి రివిన్యూ సర్కిలుకు ఒక ట్రాక్టర్ల సంస్థను నిర్మించి అట్టి సంస్థలో అన్నిరకముల యంత్రములు వుంచి సదరుసంస్థ ద్వారా పై రివిన్యూ సర్కిల్‌లోవున్న భూములన్నిటిని ఏదో ఒకపద్ధతిద్వారా వ్యవసాయము చేయించుట, భూములు చదునుచేయుట కట్టలుపోయుట రోడ్లు వేయుట భూములుదున్నుట మొదలుగాగల పనులన్నియు పూర్తిచేయుచు రైతుకు భూమిపై శాశ్వత హక్కు కలదని నమ్మించుటకు తగు మార్గాలన్వేషించినచో ఒక ప్రణాళిక కాలములో దేశమంతటా అధికాహారోత్పత్తి జరిగి సుఖితము కాగలదు.

ఇట్లు

యస్. వెంకటేశ్వర్లు

తా॥ కాంగ్రెసు కార్యదర్శి, ఇల్లెందు.

కలరా తగ్గుముఖం

హైదరాబాద్, సెప్టెంబరు 26

రాష్ట్రమంతటా కలరా సోకిన ప్రాంతాల్లో విశేషంగా జాగ్రత్త చర్యలు తీసుకున్నందువల్ల20-9-58తో అంతమైన వారంలో కలరా వ్యాధి యింకా తగ్గుముఖం పట్టింది. గత వారంలో 888 మందికిసోకి 174 మంది మృత్యువువాతబడగా యీవారంలో 275 మందికి మాత్రమే సోకింది. 117 మంది మరణించారు. ఒక్క కర్నూలు జిల్లాలోనే 127 మందికి సోకి, 59 మంది చనిపోయారు. యింకా కొంచెంగా ఆంధ్రప్రాంతంలో యీ వ్యాధి కనిపిస్తున్నది. తెలంగాణాలో నల్లగొండ జిల్లాలో 25 మందికి సోకి 11 గురు చనిపోయారు. మిగిలిన జిల్లాలో అక్కడక్కడ కొద్దిగా సోకుతున్నది.

మామూలు నిబ్బంది కాక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని అమలుజరుపటానికి ప్రత్యేకంగా అనవసు నిబ్బంది నియమించటం జరిగింది. అవసరమైన వ్యాధి నివారణ చర్యలన్నీ తీసుకుంటున్నారు.

టెలిఫోన్ ఆపరేటర్ ఆత్మహత్య

కలకత్తా, సెప్టెంబరు 26

నిన్నసాయింత్రం టెలిఫోన్ హౌస్ దుర్గాసా భవన్ 5 వ అంతస్థునుండి కుమారి పి రోజరియో అనే టెలిఫోన్ ఆపరేటర్ క్రిందికిపడి ఆత్మహత్య చేసుకొన్నది.

ఆమె నిన్నసాయింత్రం 7 గంటల వరకూ కార్యాలయంలో పనిచేస్తూ ఉండి పోయింది అతరువాత బాత్ రూమ్‌కిటికీనుండి ఆమె క్రిందికిపడింది

"ఇండియా 1958" జాతీయ వస్తుప్రదర్శనం

ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు

న్యూఢిల్లీ, సెప్టెం 26

న్యూఢిల్లీలోని మథురా రోడ్డులో ఏర్పాటుచేస్తున్న "ఇండియా 1958" జాతీయ పారిశ్రామికాభివృద్ధి ప్రదర్శనానికి భారతప్రధాని శ్రీ నెహ్రూ అక్టోబర్ 4వ ప్రారంభోత్సవం జరుపుతారు. ఆ మరునాటినుండి ఆ ప్రదర్శనం ప్రజలకై తెరవబడుతుంది. నవంబరు ఆఖరువరకు యీప్రదర్శనం నిర్వహింపబడుతుంది.

ఈ ప్రదర్శనానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

మూడు ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు ప్రపంచబ్యాంకు ప్రపంచ ద్రవ్యనిధి, అంతర్జాతీయ ఖజానా వ్యవహారాలు కార్పొరేషను సమావేశాలు న్యూఢిల్లీలో జరిగే సమయంలోనే ఈ ప్రదర్శనం ప్రారంభమవుతున్నందున ఆర్థికపురోభివృద్ధికి భారతదేశం చేస్తున్న కృషి పెక్కుదేశాలవారికి తెలియడానికి అవకాశం ఏర్పడింది.

ప్రయివేటు రంగానికి చెందిన సంస్థలపైగా పరిశ్రమలు, ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలు, వివిధకేంద్రమంత్రిత్వశాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రదర్శనంలో పాల్గొంటున్నాయి.

వివిధరకాల పరిశ్రమలు సాధించిన అభ్యుదయాన్ని ప్రేక్షకులువివిధంగా తెలుసుకోడానికి వీలుగా వస్తుప్రదర్శనశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రముఖ పరిశ్రమలన్నీ సుమారు 12 ప్రత్యేక విభాగాలక్రింద ఏర్పాటు చేశారు. భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలు విద్యుచ్ఛక్తి ఇంజనీరింగు పరిశ్రమలు. మోటారు కార్ల పరిశ్రమ, మెకానికల్, జనరల్ ఇంజనీరింగ్ పరిశ్రమలు, పారిశ్రామిక యంత్రాలు, రసాయనికాలు. వస్త్రాలు, గాజు, మట్టిపాత్రల పరిశ్రమలు మొదలయినవి వేర్వేరు భాగాలక్రింద ఏర్పాటుచేశారు భారతదేశంలో తయారయిన వివిధ రకాల నిత్యజీవితావసర వస్తువుల ప్రదర్శనకూ, విక్రయానికి ప్రత్యేక వాణిజ్య కేంద్రంవుంటుంది. వినోదకార్యక్రమాలుకూడావున్నాయి అభివృద్ధికృషిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల శాలూకు వివిధసంస్థలు నిర్వహిస్తున్న పాత్రలను వివరించడానికికూడాఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ క్రింది ప్రభుత్వ సంస్థలు యీ ప్రదర్శనంలోపాల్గొంటున్నాయి-హిందూస్థాన్ ఉక్కుఫ్యాక్టరీ, హిందూస్థాన్ యంత్రపు పనిముట్లు ఫ్యాక్టరీ. హిందూస్థాన్ విమాన కంపెనీ,సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ, ఇండియన్ టెలిఫోను పరిశ్రమలు, జీవితభీమా కార్పొరేషను, ప్రభుత్వ వ్యాపారసంస్థ టీ, కాఫీ, రబ్బరు వ్యవహారాల బోర్డులు కూడా పాల్గొంటున్నాయి

అఖిలభారత చేనేతబోర్డు, ఖద్దరు గ్రామపరిశ్రమల సంస్థ,జాతీయ చిన్న రకం పరిశ్రమలకార్పొరేషను, అఖిలభారత చేతితయారీ వస్తువుల సంస్థ, పీచువ్యవహారాల బోర్డు, భారతవైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనల సంస్థలు కూడా యిందులో పాల్గొనగలవు.—

జపాన్ పర్యటనకు రాష్ట్రపతి ప్రయాణం

కలకత్తా, సెప్టెం 26

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేటిరాత్రి "బిజాపూర్ రాణి" విమానంలో బయలుదేరి జపాన్ వెళ్ళారు.

ఆయనవెంట కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సుబిమల్‌దత్ ఉన్నారు.

రాష్ట్రపతి విమానం నేడు 45 నిమిషాలపాటు హాంకాంగ్‌లో ఆగింది. జపాన్‌నుండి తిరిగివస్తూ రాష్ట్రపతి బర్మాలో మూడురోజులు పర్యటిస్తారు. జపాన్‌లో 9 రోజులు పర్యటిస్తారు. అక్టోబర్ 8 కి తిరిగి ఢిల్లీ చేరుతారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 26

లోగడ ప్రకటించినట్లు భూమిశిస్తు సంస్కరణలసంఘం 27వ తేదీన సమావేశంకాదు. దీనికి బదులుగా సెప్టెంబరు 29 వ తేదీ ఉ. 11 గం. నుండి మ. 1 గంటవరకు, సా. 3 గం. నుండి 5గంటల వరకు బైరబాదులోని హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో సమావేశమై అనధికారుల వద్దనుండి సాక్ష్యాలను సేకరిస్తారు.

ఈసంఘం ముందు సాక్ష్యంయివ్వదలచిన పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యులు ప్రముఖ వ్యవసాయదార్లు మొదలగువారు యీతేదీల మార్పును గమనించాలని కోరబడుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ గనుల, భూగర్భశాస్త్ర శాఖ డైరెక్టర్ కార్యాలయం చార్మినార్ వద్దగల-సర్దార్ మహల్-నుండి ఆబిడ్ రోడ్డులో బావాగ్లాస్ కంపెనీని ఆనుకునివున్న సందులో యినయత్ విల్లా 5-9-246 నెంబరుగల భవనంలోకి సెప్టెంబరు 29 వ తేదీన మార్చబడింది.

కేంద్ర సంస్కృత విద్యాసమితి

హైదరాబాద్, సెప్టెం 25

హైదరాబాదులోని కేంద్రసంస్కృత విద్యాసమితి కార్యదర్శి శ్రీ ఎం. సౌందరరాజన్ గారు దిగువ ప్రకటన చేశారు:

సమితి నిర్వాహకులు హైదరాబాద్ సమీపంలోని అల్వాల్‌లో అక్టోబరు 22 వ తేదీనుండి కేంద్ర సంప్రదాయ సంస్కృత కళాశాల నిర్వహించటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈకళాశాల మహారాజా కిషన్‌ప్రసాద్ బహదూర్ గారి భవనంలో ఏర్పాటు చేయబడుతుంది. మహారాజా కుటుంబీకులు ఈ భవనాన్ని కళాశాలకు విరాళంగా యిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖామంత్రి డా॥ శ్రీ మౌలీ అధ్యక్షులు గానూ, లోకసభా స్పీకర్ శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభకులు గానూ ఆహ్వానించబడుతున్నారు. సమితి ఆధ్వర్యములో నడుస్తున్న సంస్థల తరపున ఈ కళాశాల పరీక్షలు నిర్వహిస్తుంది దీనికి కేంద్రప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖవారి అనుమతి పొందడానికి కృషి జరుగుతున్నది. ప్రవేశ, మధ్యమ, స్నాతక, వాచస్పతి స్థాయిలలో పరీక్షలు జరుగుతవి చివరి మూడుకోర్సులలో ప్రతిదానికి మూడు గ్రూపులు ఉంటవి ఎ- గ్రూపులో హిందీ, ఏదయినా ఒక విదేశభాష, బి- గ్రూపులో శాస్త్రాలు, సి- గ్రూపులో ఆష్టనల్ శాస్త్రము ఉంటవి, ఈ మూడు కోర్సులకు 200 మార్కులుగల మౌఖిక పరీక్ష కూడా ఉంటుంది. పోతే ప్రవేశ పరీక్షకు మాతృభాషఆంగ్లము లెక్కలు సోషల్ స్టడీస్, అదనపు విషయాలుగా చేర్చబడినవి.

హైదరాబాద్‌లో జరిగే అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశ సందర్భంగా ఒక విద్యత్సభ ఏర్పాటు చేయాలని కూడా సంస్కృత కౌన్సిల్ ఉద్దేశిస్తున్నది. సభలో పాల్గొనే పండితులకు సన్మానం గూడా యేర్పాటు చేయబడుతుంది ఒక బంగారు కప్పు బహుమతిగా యివ్వటానికి శ్రీమతి రాణీ యిందుమతీదేవి, శ్రీ రాజా వెంకటరావు లింకేశర్ గారలు వాగ్దానము చేశారు.

గణితశాస్త్ర సహాయంతో ప్లాస్టిక్ ఆపరేషను

సోవియటు శాస్త్రజ్ఞుల కొత్తపద్ధతి

మాస్కో, సెప్టెం 26

లెక్కల సహాయంతో మానవ శరీరంమీద ప్లాస్టికుఆపరేషన్‌లు చేసేపద్ధతి ద్వారా, యింతవరకు కష్టసాధ్యమనీ లేదా పూర్తిగా అసాధ్యమనీ పరిగణించబడుతూ వచ్చిన ఆపరేషన్‌లు ఇప్పుడు జయప్రదంగా జరుగుతున్నాయి.

ప్రఖ్యాతసోవియటుశస్త్రవైద్యుడు ప్రొఫెసర్ అలెగ్జాండర్ లింబెర్గు కనిపెట్టిన యీపద్ధతి ననుసరించి, ముందుగానే ఆపరేషన్‌ను సరిగ్గా ప్లాను చెయ్యవచ్చును.

చర్మాన్ని అందులోని భాగాలన్నిటితోబాటు కత్తిరించి శరీరంపై యింకొకచోట అతికే యీ పద్ధతివల్ల కత్తిరించబడిన చర్మమంతా పూర్తిగా వినియోగింపబడుతుంది. ఈ పద్ధతి వల్ల రక్తనాళాలన్నీ పూర్తిగా పునర్జీవింపబడి, శరీరానికి అతికిన చర్మానికిమధ్య రక్తప్రసారం పూర్తిగా ఏర్పడుతుంది.

లెనిగ్రాడ్ పోలీక్లినిక్‌లో ప్రొఫెసర్ లింబెర్గు యీ పద్ధతి ననుసరించి వందలకొద్దీ ఆపరేషన్‌లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండరు నోటీసు

నల్లగొండ జిల్లాలో సూర్యాపేట- ఖమ్మంరోడ్డులో మై 82-1-100 నుండి 100/0 వరకు దుమ్ములేకుండా చేయుటకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా గల పి డబ్ల్యు. డి. మెడక్‌సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే ది. 18-10-58 సాయంత్రం 3 గం. ల వరకు రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థల వద్ద నుండి సీలు చేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు అదే రోజు సాయంత్రం 3-30 గం. లకు తెరువబడును టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	వివరములు	వర్ణన
1.	కంట్రాక్టు పద్ధతి	,, పూర్తి కంట్రాక్టు
2	బయానా ధనం	,, రూ. 6600
3.	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	,, రూ. 6600
4.	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి.	,, ఒక సంవత్సరం

ప్లానులు, స్పెసిఫికేషన్లలో సహా టెండరు పత్రములు దిగువ నుతకం చేసిన అధికారి కార్యాలయము నుండి సెట్టు 1 కి అమ్మకం వన్నులో సహా రూ. 16-32 రొక్కముగా చెల్లించి 27-9-58 నుండి 10-10-58 వరకు ఆఫీసు పనిచేయు ఏ రోజైనా పొందవచ్చును.

సం. సూపరింటెండింగ్ ఇంజనీరు, తరపున పి. డబ్ల్యు. డి. మెడక్‌సర్కిల్, హెడ్ క్వార్టర్స్, హైదరాబాదు.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

దిగువ నుదహరించిన పనులకు 1958 అక్టోబర్ 6 తేది మధ్యాహ్నం 13-0 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

వేయింటెవెన్స్, పెట్టీరిపేర్లు, వస్తువుల సప్లయికి 1959 సెప్టెంబర్ 30 తేదీలో అంతమగునట్టి ప్రతిది రు 5,000/- వరకు ఖర్చు అగు పనికిగాను సంవత్సర కంట్రాక్టులు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	జోన్ - సెక్షన్ - పని యొక్క అంచనా మొత్తము -	కోరబడిన డిపాజిట్ డబ్బు
1)	(II) కాజీపేట నుండి కోరేడి కాలరీస్ & భద్రాచలం రోడ్ కాజీపేట్, డోర్నకల్ మినహా	రు. 1,20,000/- రు. 6,000/-
2)	(IV) కాజీపేట నుండి బెల్లంపల్లి కాజీపేట మినహా బెల్లంపల్లి చేర్చి	రు. 1,70,000/- రు. 8,500/-
3)	(V) బెల్లంపల్లినుండి బల్హార్ షా వరకు, బెల్లంపల్లి, బల్హార్షా మినహాయించి	రు. 1,50,000/- రు 7,500/-
	బ్రిడ్జి వర్కు	
4)	— కేసముద్రం-మహబూబాబాద్ స్టేషన్‌ల మధ్య 241/5-6 మైళ్ళవద్ద గిర్డార్ బ్రిడ్జి 6/20'-0" ఆర్చిబ్రిడ్జి 1/12"-0" పునర్నిర్మాణము.	రు. 69,700/- రు. 4,500/-
5)	— కొండపల్లి, రాయన్‌పాడు స్టేషన్ల మధ్య 328/13 మైలువద్ద గిర్డార్ బ్రిడ్జి 9/20'-0" నిర్మాణము.	రు. 42,500/- రు. 2,100/-

ఇతర వివరములు, టెండరు ఫారములు ప్రతిది రు. 2/- చెల్లించిన, డివిజన్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) వారివద్దనుండి 4-10-1958 మధ్యాహ్నం 12-0 గంటల లోపు పొందవచ్చును.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టముయొక్క (430) నిబంధనల ననుసరించి ప్రజలకు సాధారణ సమాచారము తెలియ జేయునదేమనగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ హద్దులో బిల్డింగ్ నిర్మాణములు మరియు లేఔట్ మొదలగు వాటిని లైసెన్సుడ్ సర్వేయర్ల ద్వారా మాత్రమే అందజేయవలెను.

ఈ పద్ధతి 1958 నవంబరు 1వ తేదీనుండి అమలు జరుపబడును.

ఈ పద్ధతి అమలు జరిపిన తరువాత దిగువ చూపబడిన ప్రకారము లైసెన్సు సర్వేయర్ల కాక ఇతరులవద్ద నుండి తయారు చేయబడినట్టి ప్లానులు అంగీకరింప బడవు.

క్రమ సంఖ్య	పేరు	వర్గము	బిల్డింగ్ విలువ	అడ్రసు
1.	శ్రీ ఎన్. ఎన్. మాలిక్	"ఎ" తరగతి	పరిమితిలేనిది	హౌస్, నెం. 4-1-575 త్రూఫ్ బజార్, హైదరాబాదు-దక్కన్
2.	ఎన్. ఎ. అనంతస్వామి	"ఎ" తరగతి	,, ,,	హౌస్. నెం 4-6-455, ఇసామియాబజార్, హైదరాబాద్ దక్కన్
3.	గౌస్ మెహియుద్దీన్	"బి" తరగతి	15,000/- వరకు	111 సి-2-752 పిబాలిగంజ్. దూద్‌బౌలి దర్వాజలోపల హైదరాబాదు
4.	మహమ్మద్ యూసఫుద్దీన్	"బి" తరగతి	,, ,,	హౌస్. నెం. 425 బైగన్‌పల్లి నవాబ్ దేవిడి ఎదుట ఫతేదర్వాజ లోపల ఇసామియాబజార్ మార్కెట్ ఎదుట హైదరాబాద్
5.	పి. వెంటయ్య	"సి" తరగతి	10,000/-వరకు	
6.	ఎమ్. ఎ. అలీమ్	"సి" తరగతి	,, ,,	హెడ్డాఫీసు 3-2-623రహమాన్ బాగ్ కాచిగూడా, హైదరాబాదు, బ్రాంచి ఆఫీసు నెం.1-14-5-4[illegible] 9 బేగంబజార్ బ్రాంచి ఆఫీసు నెం. 2. దారూషఫా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయము వద్ద
7.	మహమ్మద్ అఖ్బాస్ అలి	"సి" తరగతి	,, ,,	హౌస్. నెం 21-1-269, ఘాన్సిబజార్, హైదరాబాదు దక్కన్

సి. ఎన్. శాస్త్రి, ఐ. ఎ. ఎస్
కమీషనర్

Edited Printed and Published by Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A. P.)